



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ముఖ్యమంత్రి

కర్నూలులో వైఎస్ జగన్

వివాహ వేడుకకు హాజరు

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం కర్నూలుకు వచ్చారు. నగర శివారులోని జీఆర్సీ ఫంక్షన్ హాల్‌లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్రరెడ్డి కుమార్తె డాక్టర్ కె.చతుర, డాక్టర్ కె.నిఖిల్ వివాహానికి జగన్ హాజరయ్యారు. మధ్యాహ్నం 12 గంటలకు బెంగుళూరు నుంచి ప్రత్యేక హెలీకాప్టర్ కర్నూలు ఏపీఎస్పీ క్యాంపు మైదానంలో దిగారు. అక్కడ కర్నూలు,పాణ్యం జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి జగన్‌కు స్వాగతం పలికారు. అక్కడి నుంచి వివాహానికి హాజరైన జగన్ వధూవరులను ఆశీర్వదించి వెళ్లారు. జగన్ వెంట జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఆలూరు, మంత్రాలయం ఎమ్మెల్యేలు బుసినే విరూపాక్షి, వై.బాలనాగిరెడ్డి, సీనియర్ నాయకులు హఫీజ్‌ఖాన్, కంగాటి శ్రీదేవి, బుట్టారేణుక, కాటసాని రామిరెడ్డి, గంగుల నాని, శిల్పా చక్రపాణిరెడ్డి, రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ సుధీర్ తదితరులు ఉన్నారు.

డైట్‌ను గాలికొదిలేశారు..!






కర్నూలు శివారులోని బి. తాండ్రపాడులో ఉన్న డైట్ కళాశాల

- డైట్ కళాశాలలో సమస్యల నెలవు
- 90 శాతం పోస్టులు ఖాళీ
- డిప్యుటేషన్ అధ్యాపకులతో నెట్టుకొస్తున్న వైనం
- పోస్టులను భర్తీ చేయడంలో కాలయాపన

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ

కర్నూలు జిల్లా విద్యా శిక్షణ సంస్థను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా ఎంపిక చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ కళాశాలను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు రూ.కోట్లాది నిధులను కేటాయించింది. రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ కింద మూడు ఎంపిక చేయగా.. అందులో కర్నూలు జిల్లాను ఒకటిగా కేటాయించడం శుభపరిణామం. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీకి రూ.10 కోట్ల నిధులు కేటాయించారు. ఈ నిధులతో డైట్‌ను నవీకరిస్తూ వాటిలో పాఠాలు చెప్పేందుకు అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది. ఎన్డీయే ప్రభుత్వం ఇప్పటికైనా డైట్ కళాశాలపై ప్రత్యేక దృష్టిని సారించి డైట్‌లో శిక్షణ పొందుతున్న వారికి నాణ్యమైన భోజనం అందించాలని మేధావులు పేర్కొంటున్నారు.



కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కర్నూలు డైట్ కళాశాలలో రెగ్యులర్ అధ్యాపకులు లేక బోధన కుంటుపడింది. ఉపాధ్యాయ విద్యను అందించే ప్రభుత్వ డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కళాశాల పరిస్థితి అధ్వానంగా మారింది. గత కొన్నేళ్లుగా డైట్ కళాశాలకు రెగ్యులర్ అధ్యాపకుల నియామకాలు లేకపోవడంతో ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్న వారికి పాఠాలు చెప్పే వారు లేరు. ఈ సమస్యను గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన లేదు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలంటే మంచి ఉపాధ్యాయులు ఉండాలి. ఉపాధ్యాయులను తయారు చేసే డైట్ కళాశాలలు పటిష్టంగా లేకపోతే బోధనలో నాణ్యత ఎలా ఉంటుందని విద్యావేత్తలు ప్రశ్నిస్తున్నారు. డిప్లమా ఉపాధ్యాయ విద్య చదివిన వారు సెకండరీ టీచర్లుగా అర్హులు. ప్రాథమిక స్థాయిలో పిల్లలకు పాఠాలు చెప్పడం, వారి భవిష్యత్తుకు పునాదులు వేయడంలో వీరి పాత్ర కీలకం. కర్నూలు జిల్లా కేంద్రం సమీపంలోని తాండ్రపాడులో డైట్ కళాశాల ఉంది. ఈ



కళాశాలలో టీటీసీ తెలుగు మీడియం 50 సీట్లు, ఇంగ్లీషు మీడియంలో 50 సీట్లు, ఉర్దూ మీడియంలో 50 సీట్లు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. ఈ కళాశాలలో 90 శాతం లెక్చరర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల ప్రిన్సిపాల్ పోస్టు ఖాళీ ఏర్పడింది. ఏడుగురు సీనియర్ ఉపాధ్యాయులకు గాను నలుగురే పని చేస్తున్నారు. మరో 17 జూనియర్ లెక్చరర్ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులన్నీ దీర్ఘకాలికంగా ఖాళీగా ఉన్నాయి. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఆరుగురు ఉపాధ్యాయులను డిప్యుటేషన్‌పై నియమించి బోధనను మమ అనిపించేస్తున్నారు. సీనియర్ అధ్యాపకుల్లో ఒకరిని నంద్యాల జిల్లా డీఈవోగా అదనపు బాధ్యతలతో నియమించారు. ఈయన రెండు ఉద్యోగాలకు న్యాయం చేయలేకపోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా విద్యా శిక్షణా సంస్థల్లో అధ్యాపకుల పోస్టులను నియమించకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కళాశాల ప్రాంగణంలోనే బాలికలకు మాత్రమే వసతి గృహం ఏర్పాటు చేశారు. ఇటీవల ఈ భవనాన్ని రూ. కోట్లతో ఆధునీకీకరించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో డైట్ కళాశాల ఒకటి మాత్రమే ఉండటంతో ఇక్కడ సీట్లకు మంచి డిమాండ్ ఉంది. ఉపాధ్యాయులు లేకపోవడంతో ఈ కళాశాలలో బోధన అంతంత మాత్రంగా ఉంది. డిప్యుటేషన్‌పై బోధకులను కేటాయిస్తున్నా విద్యార్థుల అవసరాలను వారు తీర్చలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి.

త్వరలో పోస్టులు భర్తీ : డైట్ ప్రిన్సిపాల్ జనార్దన్ రెడ్డి

రాష్ట్రంలో ఉన్న డైట్ కళాశాలలో ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగానే ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చెప్పారు. డైట్ కళాశాలను విద్యార్థులకు మంచి నాణ్యమైన బోధన అందివ్వడంలో డైట్ అధ్యాపకుల పాత్ర ఉంది. కర్నూలు డైట్ కళాశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా ఎంపికైంది. ప్రభుత్వం రూ.8.5 కోట్లు కూడా మంజూరు చేసింది. మరో 6 నెలల్లో పనులు మొదలు కానున్నాయి.

సీసీఐ యంత్రాల మొరాయింపు

ఆదోని అగ్రికల్చర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని రైతులు పత్తిని అమ్ముకునేందుకు ఏకైక ఆధారంగా ఉన్న పెంచికలపాడు సీసీఐ కేంద్రంలో యంత్రాలు పని చేయడం లేదు. వీటిని మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మార్కెటింగ్ శాఖ కర్నూలు జిల్లా అధికారి నారాయణమూర్తి బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ అంతరాయం వల్ల 22వ తేదీ వరకు పత్తి కొనుగోళ్ల నిలిపివేసినట్లు ఏడీఎం తెలిపారు. సోమవారం 23వ తేదీ నుంచి పత్తి కొనుగోళ్ల ప్రారంభిస్తామని అన్నారు. కొత్త టోకన్ల కోసం రైతులు 23న కేంద్రానికి రావాలని ఏడీఎం నారాయణమూర్తి, కోడుమూరు మార్కెట్ కమిటీ సెక్రటరీ సుందర్‌రాజు తెలిపారు. 19వ తేదీన టోకన్లు తీసుకున్న రైతులు 23న, 20న టోకన్లు తీసుకున్న రైతులు 24న, 21న టోకన్లు తీసుకున్న రైతులు 26న పత్తిని తీసుకురావాలని తెలిపారు. 23న టోకన్లు తీసుకున్న రైతులు 28న, 26న టోకన్లు తీసుకున్న రైతులు 30న, 27వ తేదీన తీసుకున్న రైతులు ఈ నెల 31న పత్తిని అమ్మేందుకు పెంచికలపాడు సీసీఐ కేంద్రానికి రావాలని కోరారు.



సీసీఐ సర్వర్ పనిచేయకపోవడంతో గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలో నిలిచిపోయిన పత్తి వాహనాలు

రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకోవాలి 7

రెవెన్యూ సదస్సుల్లో 324 అర్జీలు స్వీకరణ 6

అమ్మకానికి జగనన్న కాలనీలు 7

మహానందిలో సిబ్బందికి డ్రెస్ కోడ్

మహానంది, డిసెంబరు 18((ఆంధ్రజ్యోతి): మహానంది ఆలయంలో విధులు నిర్వహించే సిబ్బంది, అర్చకులు తప్పనిసరిగా డ్రెస్‌కోడ్ పాటించాలని ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం సిబ్బంది అందరు నుదుట తిలక ధారణతో విధులకు హాజరుకావలన్నారు. అలాగే ఆలయంలో విధులు నిర్వర్తించే రెగ్యులర్, ఏజన్సీ సిబ్బంది తెల్లచొక్కా, పంచా ధరించాలన్నారు. కార్యాలయాల్లో విధులు నిర్వహించే సిబ్బంది తెల్లచొక్కా, తెల్లపంచ లేదా ప్యాంట్‌ను ధరించాలన్నారు. మహిళా సిబ్బంది దేవస్థానం సూచించిన ఏకరూప దుస్తులు ధరించాలని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్నప్పుడు తప్పనిసరిగా గుర్తింపుకార్డు ధరించాలన్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఓర్పుతో దర్శన భాగ్యం కల్పించి మర్యాద పూర్వకంగా మెలగాలన్నారు.

వెంటాడుతున్న ముసురు



చాగలమర్రి మండలం శెట్టివీడు రహదారిపై ఆరబెట్టిన వరి ధాన్యంపై పట్టలు కప్పుతున్న రైతులు

కర్నూలు అగ్రికల్చర్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా మారడం.. తుఫాన్‌గా మార్పు చెందే అవకాశం ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా రెండు రోజుల పాటు తుఫాన్ ప్రభావం ఉంటుందని, రాయలసీమలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తుండటంతో ఉమ్మడి జిల్లాలోని రైతన్నలు మళ్లీ పంట ఉత్పత్తులు కాపాడుకునేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బంగాళాఖాతంలో తుఫాన్లు, అల్పపీడనాల ప్రభావంతో వర్షాలు కురుస్తాయనే హెచ్చరికలతో గత నెల 17 నుంచి అన్నదాతలు పైర్ల కోతలు కోయాలన్నా నూర్పిడి చేయాలన్నా భయపడాల్సిన పరిస్థితి. ప్రధానంగా ఉమ్మడి జిల్లాలో వరి కోతలు ఇప్పుడిప్పుడే మొదలయ్యాయి. ఆళ్లగడ్డ, చాగలమర్రి, ఆత్మకూరు, కర్నూలు తదితర కేసీ కెనాల్ పరిధిలోని ఆయకట్టు రైతులు ఎక్కువగా వరి పంటను సాగు చేశారు. ముసురు వానలు కురిసే అవకాశం ఉండటం వల్ల రైతులు వరికోతలు మొదలు పెట్టవద్దని వ్యవసాయ శాఖ అధికార వర్గాలు తెలిపాయి.



డీజీపీ నుంచి ఏబీసీడీ అవార్డు అందుకుంటున్న ఎస్పీ బిందుమాధవ్, జిల్లా పోలీసులు

ఏబీసీడీ.. కర్నూలుకు మూడో స్థానం

క్లూ లేని కేసుల్లో మెరుగైన పురోగతి ● జిల్లా పోలీసులను అభినందించిన డీజీపీ

కర్నూలు క్రైం, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయిలో ఏబీసీడీ అవార్డుల పరంపర మరోసారి మొదలైంది. గత ప్రభుత్వం ఈ అవార్డుల ప్రదానంలో నిర్లక్ష్యం వహించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరోసారి ఏబీసీడీ అవార్డుల ప్రదానం చేపట్టింది. ఈ ఏబీసీడీ అవార్డులో కర్నూలు జిల్లాకు మూడో స్థానం దక్కడం విశేషం. ఈ మేరకు జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌తో పాటు కేసు ఛేదించిన పలువురు పోలీసులను రాష్ట్ర డీజీపీ తిరుమల్‌రావు విజయవాడలో ప్రత్యేకంగా అభినందించి ఏబీసీడీ అవార్డులు అందజేశారు. ఈ ఏడాది జూలై 28న పేటయ్య అనే యువకుడిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఓ డ్రమ్ములో సీల్ వేసి ఆస్పరి మండలం చిన్నహోతూరు గ్రామ పరిసరాల్లో పడేసి వెళ్లిపోయారు. మొదట్లో గుర్తు తెలియని మృత దేహంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడి కేసును ఛేదించారు. అప్పట్లో పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆస్పరి సీఐగా ఉన్న హనుమంతప్ప ప్రస్తుతం ఆస్పరి సీఐగా ఉన్న మస్తాన్‌వలి, హాలహర్వి ఎస్ఐ నరేంద్ర, ఆలూరు ఎస్ఐ ఓబులేసు హెడ్ కానిస్టేబుళ్ల్ లక్ష్మన్న, కానిస్టేబుళ్లు మల్లికార్జున, ఆంజనేయులు, రాము, ఆగస్టీన్, హోంగార్డు గోవర్ధన్‌సింగ్‌లు ఈ కేసును ఛేదించడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఎలాంటి క్లూ లేకుండా ఉన్న కేసుల్లో రెండే రోజుల్లో కేసును ఛేదించి నిందితులను అరెస్టు చేసి వారివద్ద నుంచి రూ.7 లక్షల నగదును సీజ్ చేశారు. ఎలాంటి క్లూ లేకున్న ఈ కేసులో సీసీ కెమెరాలు, సెల్‌టవర్స్ డంప్, డ్రమ్ము మీద ఉన్న అక్షరాల ఆధారంగా కేసులో కీలక విషయాలను రాబట్టి నిందితులను అరెస్టు చేశారు. త్వరితగతిన కేసు ఛేదించినందుకు గానూ ఈ కేసు ఏబీసీడీ అవార్డుకు ఎంపికై తృతీయ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో సీఐడీ అడిషినల్ డీజీ రవిశంకర్ అయ్యన్నార్, ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ ఉన్నారు.

ఎల్పీఎం.. ఏం చేయలేం..!

- జాయింట్ నెంబర్‌తో అనేక కష్టాలు
- భూములు కొనలేని అమ్మలేని పరిస్థితి
- అడ్డగోలుగా జగనన్న భూ సర్వే
- రెవెన్యూ సదస్సుల్లోనూ స్పష్టత కరువు
- ఇబ్బందులకు గురవుతున్న రైతులు



కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): సర్వే నెంబర్ల స్థానంలో గత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ఎల్పీఎం భూ సమస్యలను తెచ్చి పెట్టింది. రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలో భూ సర్వే తప్పులతడకగా నిర్వహించారు. అలాగే గ్రామ స్థాయి నుంచి కార్పొరేషన్ వరకు భూములు భూకబ్జాలకు గురయ్యాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం భూ సమస్యలపై గ్రామ సభలు, రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోంది. భూకబ్జాలు, దోపిడీ, భూ సర్వేలపై గ్రామ సభలు, రెవెన్యూ సదస్సులలో అర్జీదారులు ఫిర్యాదు చేస్తున్నారు. ఇటీవల నిర్వహించిన గ్రామ సభల్లో రీసర్వే సమస్యలపై 18,600 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో పది వేలకుపైన భూ సమస్యలు, ఎనిమిది వేలు ఇతర సమస్యలు ఉన్నాయి. వీటిలో మూడు వేల దరఖాస్తులను అధికారులు పరిష్కరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిర్వహించిన జగనన్న భూసర్వేలో అత్యధిక శాతం రైతుల భూములకు జాయింట్ ఎల్పీఎం కేటాయించారు. జాయింట్ ఎల్పీఎంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. భవిష్యత్తులో రైతులు తమ పొలాలను జాయింట్ ఎల్పీఎంతో అమ్మలేని కొనలేని పరిస్థితి ఏర్పడింది. జాయింట్ ఎల్పీఎం తొలగించి సింగిల్ ఎల్పీఎం ఇవ్వాలన్నా కచ్చితంగా ఆన్‌లైన్ సబ్ డివిజన్ చేయాలి. సబ్ డివిజన్ చేసేందుకు కచ్చితంగా రూ.550 చలానా కట్టాలి. సబ్ డివిజన్ చేసిన అనంతరం మరలా రూ.150తో మ్యుటేషన్ కట్టాలి. మ్యుటేషన్ అనంతరం జాయింట్ ఎల్పీఎంతో ఉన్న మిగతా రైతులు కచ్చితంగా లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలి. అంతేగాకుండా మ్యుటేషన్ కట్టేటప్పుడు పొలానికి సంబంధించి డాక్యుమెంట్లు, ఫ్యామిలీ సర్టిఫికెట్లు పొందుపరచాలి. డాక్యుమెంట్లు లేకపోతే మ్యుటేషన్ కట్టలేని పరిస్థితి నెలకొంది. కొంత మంది రైతులకు ప్రభుత్వ భూమికి చెందిన ఎల్పీ నెంబర్లు ఇచ్చారు.

మిగతా 6 లో...



కర్నూలు కలెక్టరేట్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా, జేసీ నవ్య, ట్రైనీ కలెక్టర్ చల్లా కల్యాణి తదితరులు

ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలి : కలెక్టర్

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లోని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని కలెక్టర్ రంజిత్ బాషా పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీల్లోని ఆస్తుల పరిరక్షణ, జిల్లా స్థాయి సమావేశం, ఉపాధి హామీ పథకం అమలు, పల్లె పండుగ- రోడ్ల నిర్మాణం, ఎంఎస్ఎంఈ సర్వే పురోగతిపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రభుత్వ భూములు, పోరంబోకు భూములు, గ్రామాల్లో శ్మశాన భూములు, ఇరిగేషన్ కెనాల్స్ ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆదోని, కోసిగి, కౌతాళం, పెద్దకడుబూరు, ఆలూరు, కృష్ణగిరి, దేవనకొండ, తుగ్గలి మండలాల్లో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను వారంలోగా భర్తీ చేయకపోతే ఎంపీడీవోలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 48 సచివాలయాల్లో ఎంఎస్ఎంఈ సర్వే ఫిబ్రవరి 1వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ (అడ్మిన్) జి. హుసేన్‌పీరా, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ పాల్గొన్నారు.



పొద్దు పొద్దునే బతుకు పోరు






చలి తీవ్రత పెరిగినా బతుకు బండి ముందుకు సాగాల్సిందే. మంచు విపరీతంగా కురుస్తున్నా ఆహార అన్వేషణ కొనసాగాల్సిందే. కొందరు తుంగభద్ర నది నుంచి ఎద్దుల బండ్ల ద్వారా ఇసుకను తరలించి పొట్టపోసుకుంటుంటే.. మరికొందరు చేపల వేట ద్వారా.. ఇంకొందరు బట్టలు ఉతకడం ద్వారా జీవనం గడుపుతున్నారు. మనుషుల బతుకు పోరు ఇలా ఉంటే పక్షులు సైతం ఆహారం కోసం వేట సాగిస్తున్నాయి. తుంగభద్ర నది ఒడ్డుకు చేరుకొని చేపలు పట్టడానికి మాటు వేశాయి. ఇలా ఎవరి జీవన యానం వారిదే అన్నట్టుగా ఉన్న ఈ దృశ్యాలు తుంగభద్ర నది ఒడ్డున ఆవిష్కృతమయ్యాయి. ఆంధ్రజ్యోతి తన కెమెరాలో క్లిక్‌మనిపించింది.



- కర్నూలు రూరల్, ఆంధ్రజ్యోతి



ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలి

- ఉపాధి హామీ పథకం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- రోడ్లు సంక్రాంతిలోపు పూర్తి కావాలి
- ఎంఎస్ఎంఈ సర్వే వేగవంతం కావాలి
- కలెక్టర్ పి. రంజిత్ బాషా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లోని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీల్లోని ఆస్తుల పరిరక్షణ, జిల్లా స్థాయి సమావేశం, ఉపాధి హామీ పథకం అమలు, పల్లె పండుగ- రోడ్ల నిర్మాణం, ఎంఎస్ఎంఈ సర్వే పురోగతిపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రభుత్వ భూములు, పోరంబోకు భూములు, గ్రామాల్లో శ్మశాన భూములు, ఇరిగేషన్ కెనాల్స్ ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆదోని, కోసిగి, కౌతాళం, పెద్దకడుబూరు, ఆలూరు, కృష్ణగిరి, దేవనకొండ, తుగ్గలి మండలాల్లో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను వారంలోగా భర్తీ చేయకపోతే ఎంపీడీవోలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 48 సచివాలయాల్లో ఎంఎస్ఎంఈ సర్వే ఫిబ్రవరి 1వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ (అడ్మిన్) జి. హుశేన్‌పీరా, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు సమర్పిస్తున్న అధికారులు

ఓర్వకల్లు, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని ప్రకృతి వ్యవసాయ డీపీఎం చంద్రశేఖర్ సూచించారు. బుధవారం మండలంలోని ఏపీఆర్ గురుకుల పాఠశాలలో జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పండించిన ఆహార పదార్థాలను వాడుకుని సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండాలన్నారు. ఆరోగ్యకరమైన పంటలు, అధిక దిగుబడులతో పాటు లాభాలు పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎంపీ లక్ష్మయ్య, ఎంఎంటీఎల్ వంశీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ, ఉపాధ్యాయులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్పీఎం.. ఏం చేయలేం..!

- జాయింట్ నెంబర్‌తో అనేక కష్టాలు
- భూములు కొనలేని అమ్మలేని పరిస్థితి
- అడ్డగోలుగా జగనన్న భూ సర్వే
- రెవెన్యూ సదస్సుల్లోనూ స్పష్టత కరువు
- సబ్ డివిజన్, మ్యుటేషన్‌ల పేర్లతో వేధింపులు
- ఇబ్బందులకు గురవుతున్న రైతులు

(ఐదో పేజీ తరువాయి)

ఆన్‌లైన్ సబ్ డివిజన్, మ్యుటేషన్ తదితర లాంటి సమస్యలతో అనేక మంది రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రధానంగా అనేక గ్రామాల్లో ఒక రైతుకు కేటాయించిన ఎల్పీఎం బదులు మరో రైతుకు చెందిన ఎల్పీఎంను రెవెన్యూ అధికారులు కేటాయించారు. ఆ ఎల్పీఎం తొలగించాలన్నా సంబంధిత రైతు లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలి. దీంతో రైతుల పరిస్థితి ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అనే చందంగా తయారైంది. గత వైసీపీ ప్రభుత్వంలో భూసర్వే చేసేటప్పుడు ఎకరాకు 10 వేల నుంచి 30 వేలకు మండల, గ్రామ సర్వేయర్‌లు రైతుల దగ్గర నుంచి వసూలు చేశారు. ఇప్పటికీ రైతులకు మండల గ్రామ సర్వేయర్లు కాసులు ఇస్తే గానీ భూములను సర్వే చేయబోమని చెబుతున్నారు.

● సర్వేయర్, వీఆర్వోల మధ్య కోల్డ్ వార్:

జిల్లాలో 672 గ్రామ వార్డు సచివాలయాలు ఉన్నాయి. 5320 మంది సిబ్బంది పని చేస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఉదయం 11 గంటల వరకు కూడా హాజరు కావడం లేదనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. అంతేగాకుండా అనేక గ్రామాల్లో గ్రామ సచివాలయం సర్వేయర్, వీఆర్వోల మధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. సమస్య పరిష్కారానికి వచ్చిన రైతులకు ఒకరు ఆన్‌లైన్ సబ్ డివిజన్ సమస్యని, మరొకరు మ్యుటేషన్ కట్టమని చెబుతున్నారు.

● ప్రచారం చేయని రెవెన్యూ అధికారులు :

జిల్లాలో 472 గ్రామాలు ఉన్నాయి. వీటిలో 250 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. రీసర్వే జరగని గ్రామాల్లో కూడా ఈ నెల 6వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కానీ మండలాల్లోని గ్రామాల్లో రెవెన్యూ అధికారులు ప్రచారం చేయకపోవడంతో రైతులకు, రెవెన్యూ సదస్సులు తెలియని పరిస్థితి నెలకొంది. మరి కొన్ని గ్రామాల్లో ఒక రోజు ముందు మాత్రమే మండల రెవెన్యూ సిబ్బంది షెడ్యూల్‌ను తెలియజేస్తున్నారు.

● సెలవుల్లో సచివాలయ అధికారులు:

గ్రామ సభలు, రెవెన్యూ సదస్సులు జరుగుతున్నా జిల్లాలోని చాలా గ్రామ సచివాలయాల్లో అధికారులు సెలవుల్లో వెళ్తున్నారు. గ్రామాల్లో చేసిన భూసర్వే తప్పులు ఎక్కడ బయట పడతాయోనని ముందస్తు జాగ్రత్తగా రెవెన్యూ అధికారులు సెలవుల్లో వెళ్తున్నారు. పని ఒత్తిడి భారం ఎక్కువ ఉంటుందనే ఉద్దేశంతో గ్రామ సచివాలయ సిబ్బంది సెలవులో వెళ్తున్నారు. ఈ మేరకు తహసీల్దార్లు, ఎంపీడీవోలు అత్యధికంగా సెలవులు పెడుతున్నారు. ప్రభుత్వం గ్రామ సభలు రెవెన్యూ సదస్సులు పకడ్బందీగా నిర్వహిస్తున్నా కింది స్థాయిలో మాత్రం కొందరు రెవెన్యూ అధికారులు అనేక రకాలుగా నీరుగార్చే ప్రయత్నిస్తుండటం కొసమెరుపు. జిల్లాలోని కొందరు తహసీల్దార్లు, గ్రామ రెవెన్యూ సదస్సులపై నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. రెవెన్యూ సదస్సులపై రెవెన్యూ అధికారులు గానీ, ఉన్నతాధికారులు గానీ తనిఖీలు పర్యవేక్షణ చేయడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.

● రైతులను ఇబ్బంది పెట్టొద్దు - వెంకటనారాయణమ్మ, డీఆర్వో



గ్రామసభల్లో రైతులు ఇచ్చిన రీసర్వే సమస్యలను తహసీల్దార్, వీఆర్వో, సర్వేయర్లు కచ్చితంగా పరిష్కరించాలి. రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆన్‌లైన్ సబ్ డివిజన్, మ్యు టేషన్ చేయాలి. రైతులను ఇబ్బంది పెట్టిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. అదేవిధంగా గ్రామ రెవెన్యూ సదస్సులు జనవరి 8వ తేదీ వరకు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను తీసుకోవాలి.

ఎండలోనే మధ్యాహ్న భోజనం

- పందులు, కుక్కల మధ్య విద్యార్థుల అవస్థలు
- కోసిగి బాలుర ఉన్నత పాఠశాలలో దుస్థితి

కోసిగి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కోసిగిలోని జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు సుమారు 1400 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అయితే మధ్యాహ్న భోజనం సమయంలో పాఠశాల మైదానంలోని ఎండలో మధ్యాహ్న భోజనాన్ని వంట నిర్వాహకులు వడ్డిస్తున్నారు. దీంతో ఎండకు క్యూలో నిల్చుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే వర్షాకాలంలోనూ ఇలాంటి ఇబ్బందులు పడుతున్నామని, చలికాలంలో కూడా ఇదే పరిస్థితి ఉందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే భోజనం పాఠశాల మైదానంలో నేలపై కూర్చుని భోజనం చేస్తున్నామని, భోజనం చేస్తున్న సమయంలో పాఠశాల కాంపౌండ్ వాల్ లేకపోవడంతో పందులు, కుక్కలు సరాసరి పాఠశాలలోకి ప్రవేశిస్తున్నాయి. భోజనం చేసే సమయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నాయని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. చెట్ల కింద, నేలపైనే కూర్చుని భోజనం చేస్తున్నామని.. ఇదే సమయంలో పందులు వస్తుండటంతో తినలేకపోతున్నామని చెబుతున్నారు. పాఠశాలలోనే ఒక డైనింగ్ హాల్‌ను ఏర్పాటు చేస్తే బావుంటుందని తెలుపుతున్నారు. అలాగే పాఠశాలలో పందులు, కుక్కలు రాకూండా కాంపౌండ్ వాల్, భోజనం చేసేందుకు డైనింగ్ హాలు నిర్మించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారులు స్పందించి కోసిగి బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



మధ్యాహ్న భోజనానికి ఎండలో నిల్చున్న విద్యార్థులు



చెట్ల కింద నేలపైన కూర్చుని భోజనం చేస్తున్న విద్యార్థులు



చిన్నకంబలూరు సమీపంలో తడిసిన వరి ధాన్యాన్ని రహదారిపై పలకలతో లాగుతున్న కూలీలు



రుద్రవరం, వెలగలపల్లె సమీపంలో నేలవాలిన వరి పంట

రైతుపై అల్పపీడనం

రుద్రవరం, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : బంగాళాఖాతంలో మ రో అల్పపీడనం ఏర్పడడంతో రైతన్నల గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయి. వరి కోతలు కోయడంతో ధాన్యం తడిచిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మొన్నటి వరకు తుఫాను ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మళ్లీ మరో అల్పపీడనమనే సరికి కంటిమీదు కునుకులేకుండా పోతోంది. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం జల్లులు కురవడంతో రైతులు రైతులు పరుగు పంట పొలాలకు వెళ్లి ధాన్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. పంట పొలాలు, రహదారులపై ఆరబెట్టిన ధాన్యాన్ని బస్తాల్లో నింపి ట్రాక్టర్లతో గ్రామాలకు చేరవేస్తున్నారు



చిన్నకంబలూరులో ట్రాక్టర్లకు లోడు చేస్తున్న వరి ధాన్యం

కష్టపడితే ఏదైనా సాధించవచ్చు

- క్లస్టర్ వర్సిటీ ఉపకులపతి డీవీఆర్ సాయిగోపాల్



క్రీడాకారులను అభినందిస్తున్న వీసీ, రిజిస్ట్రార్

కర్నూలు అర్బన్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): కష్టపడితే ఏదైనా సాధించవచ్చని క్లస్టర్ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ డీవీఆర్ సాయిగోపాల్ అన్నారు. బుధవారం వర్సిటీలో ఈనెల 21 నుంచి 28 వరకు కాలికట్‌లో జరగనున్న ఇంటర్ యూనివర్సిటీ ఫుట్ బాల్ టోర్నమెంట్‌కు వెళ్లే క్లస్టర్ వర్సిటీ టీమ్‌కు రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లుతో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలపై శ్రద్ధ పెడితే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని అన్నారు. స్పోర్ట్స్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ క్రీడల్లో ఆడేందుకు 18 మంది సభ్యులు ఇద్దరు కోచ్‌లు వెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలసుబ్రమణ్యం, పక్కీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి

ఇన్‌చార్జి ఉపకులపతి ప్రొఫెసర్



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఉపకులపతి

కర్నూలు అర్బన్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): డిగ్రీ 6వ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు సెమిస్టర్ లాంగ్ ఇంటర్న్‌షిప్ రిజిస్ట్రేషన్లు ఈనెల 21 లోపు పూర్తి చేయాలని ఇన్‌చార్జి ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్‌టీకే నాయక్ అన్నారు. బుధవారం రాయలసీమ యూనివర్సిటీలో కర్నూలు, నంద్యాల జిల్లాల ఇంటర్న్‌షిప్ రిజిస్ట్రేషన్లపై వర్సిటీ రిజిస్ట్రార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, ఇంటర్న్ షిప్ నోడల్ అధికార్లతో తన చాంబర్లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు, ఉన్నట విద్యామండలి ఆదేశాల మేరకు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వర్సిటీకి అనుబంధంగా ఉన్న 92 డిగ్రీ కాలేజీల్లో బీఏ కోర్సుల కాంబినేషన్లో 1,422, బీకామ్‌లో 3,481, బీఎస్సీ 2,965, ఇతర కోర్సుల్లో 586 మంది విద్యార్థులతో కలిపి మొత్తం 8,454 మంది విద్యార్థులు ఇంటర్న్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియలో సంబంధింత కళాశాలల ప్రిన్సిపాల్స్ తగిన చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్ బోయ విజయకుమార్ నాయుడు అన్నారు.

రెవెన్యూ సదస్సులకు 324 అర్జీలు

వివరాలు వెల్లడించిన డీఆర్వో

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బుధవారం 26 గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 324 అర్జీలు స్వీకరించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ తెలిపారు. ఆదోని రెవెన్యూ డివిజన్‌లోని గోనెగండ్ల మండలంలోని బైలుప్పల గ్రామంలో 10, నందవరం మండలంలోని మాచాపురం గ్రామంలో 3, ఎమ్మిగనూరు మండలంలోని దైవందిన్నె గ్రామంలో 14, కోసిగి మండలంలోని చింతకుంటలో 28, మంత్రాలయం మండలంలోని సుంకేశ్వరి గ్రామంలో 18 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అలాగే పెద్దకడుబూరు మండలంలోని గవిగట్టులో 1, ఆదోని మం డలంలోని ధనాపురం గ్రామంలో 10, వి.కొండాపురం గ్రామంలో 6, హొళగుం ద మండలంలోని గంజేహల్లిలో 10, కౌతాళం మండలంలోని తోవి గ్రామంలో 10 అర్జీలు వచ్చాయని చెప్పారు. కర్నూలు రెవెన్యూ డివిజన్‌లోని కర్నూలు అర్బన్ మామిదాలపాడులో 14, ఓర్వకల్లు మండలంలోని లొద్దిపల్లెలో 50, కల్లూరు మండలంలోని ఉలిందకొండలో 14, వెల్దుర్తి మండలంలోని రామళ్లకో టలో 11, కోడుమూరు మం డలంలోని అమడగుంట్లలో 7 అర్జీలు వచ్చాయ న్నారు. కర్నూలు రూరల్‌లో దిన్నెదేవరపాడులో 24, గూడూరు మండలంలో ని మునగాల గ్రామంలో 12, సి.బెళగల్ మండలంలోని ఎం.సోమాపురంలో 3 అర్జీలు ఇచ్చారని చెప్పారు. పత్తికొండ రెవెన్యూ డివిజన్‌లోని తుగ్గలి మండలంలోని కడమకుంట్ల గ్రామంలో 4, క్రిష్ణగిరి మండలంలోని సీహెచ్ ఎర్రగుడిలో 28, ఆలూరు మండలంలోని హోళిబీడులో 10, చిప్పగిరి మండ లంలోని దౌలతాపురంలో 8, ఆస్పరి మండలంలోని చిన్నహోతూరులో 8, హొళహర్వి మండలంలోని కొక్కెరచేడు గ్రామంలో 4 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఎంకేపల్లి గ్రామంలో 2, దేవనకొండ మండలంలో నేలటాలమర్రి గ్రామంలో 14 అర్జీలు వచ్చాయన్నారు. ఇందులో ఇంటి స్థలాలకు సంబంధించినవి 4, అసైన్డ్‌మెంట్స్ గవర్నమెంట్ ల్యాండ్‌కు సంబంధించి 18, క్యాస్ట్ సర్టిఫికెట్‌కు సంబంధించి 6, 22ఏలో ఉన్న నిషిద్ధ భూముల జాబితాకు సంబంధించినవి 18, రీసర్వేకు సంబంధించినవి 40, మీసేవ గ్రీవెన్స్‌కు సంబంధించి 9 భూసేకరణకు సంబంధించినవి 5, ఆర్‌వోఆర్ కేసులకు సంబంధించి 190 అర్జీలు వచ్చాయని తెలిపారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

• కలెక్టర్‌కు విన్నవించిన ఏపీయూడబ్ల్యూజే నేతలు



కలెక్టర్ రంజిత్ బాషాను సన్మానిస్తున్న జర్నలిస్టు సంఘాల నాయకులు

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వివిధ పేపర్లు, చానళ్లలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్ పి.రంజిత్ బాషాను ఐజేయూ జాతీయ సమితి సభ్యులు జి.కొండప్ప, కె.నాగరాజు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈఎన్ రాజు, కే శ్రీనివాస్‌గౌడ్, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి నవీన్ కుమార్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా నాయకులు మధుసూదన్ గౌడ్, హెచ్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శి అవినాష్ కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్, ఎయిడెడ్ స్కూల్స్‌లో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాను డీఈవో శ్యామ్యూల్ పాల్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో పదేళ్లకు పైగా జర్నలిస్టులుగా పని చేస్తున్న చాలా మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేవన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో స్థలాలు ఇస్తామని చెప్పి తీరా ఎన్నికల సమయంలో హడావుడి చేసి చివరికి మొండిచేయి చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి అలా కాకుండా మొదట్లోనే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థళాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ పి.రంజిత్ బాషా, డీఈవో శ్యామ్యూల్ పాల్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజే శారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సబ్ ఎడిటర్లు తుమ్మల్ సాహెబ్, టీవీ మనోహర్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి, లక్ష్మన్న, మల్లికార్జున, మంజునాథ్, ప్రసాద్, రంగా, గంగాధర్, ఇంతియాజ్, వీడియో సూరి, చంద్రశేఖర్, రఫీ, శ్రీను పాల్గొన్నారు.

డిగ్రీలో 13 మంది డీబార్

కర్నూలు అర్బన్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): డిగ్రీ 1,3, 5 సెమిస్టర్ పరీక్షల్లో 13 మంది విద్యార్థులు డీబారు అయ్యారని పరీక్షల విభాగం కంట్రోలర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలోని 64 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షల్లో 1వ సెమిస్టర్లో 10,504కు 9,125, 3, 5 సెమిస్టర్లలో 62 మంది దరఖాస్తు చేసుకోగ 48 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

కందుల కొనుగోలు ప్రారంభం



కందులను పరిశీలిస్తున్న సహాయ కార్యదర్శి శాంత కుమార్

ఆదోని అగ్రికల్చర్, డిసెంబరు18 (ఆంధ్రజ్యోతి): ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో బుధవారం కందుల కొనుగోలు ప్రారంభమైంది. పత్తికొండ నియోజకవర్గం పందికోన గ్రామానికి చెందిన రైతులు 20 క్వింటాళ్ల కంది దిగుబడిని విక్రయానికి తీసుకొచ్చారు. మార్కెట్ యార్డ్ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి శాంత కుమార్ వ్యాపారులతో మాట్లాడి కందుల కొనుగోలుకు శ్రీకారం చుట్టారు. కనిష్ఠ ధర రూ.8,151, గరిష్ఠ ధర రూ.8251 పలికింది.

22న నాటక అకాడమీ చైర్మన్ రాక



వివరాలు వెల్లడిస్తున్న పత్తి ఓబులయ్య

కర్నూలు కల్చరల్, డిసెంబరు18(ఆంధ్రజ్యోతి): ఇటీవల ఏపీ నాటక అకాడమీ చైర్మన్‌గా రెండో పర్యాయం నియమితుడైన సుప్రసిద్ధ రంగస్థల కళాకారుడు గుమ్మడి గోపాలకృష్ణ ఈనెల 22న కర్నూలుకు విచ్చేస్తున్నట్లు టీజీవీ కళక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య తెలిపారు. బుధవారం కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగస్థల కళాకారుల సమస్యలను తెలుసుకొని, వాటిని ప్రభుత్వానికి నివేదించేందుకు నాటక అకాడమీ చైర్మన్ విచ్చేస్తున్నారని తెలిపారు. 22న మధ్యాహ్నం 3 గంటలకు టీజీవీ కళాక్షేత్రంలో ఉమ్మడి జిల్లా కళాకారులతో సదస్సు ఉంటుందని తెలిపారు.

'జగదేక సుందరి సామా' పుస్తక ఆవిష్కరణ, నాటక ప్రదర్శన

'చింతామణి' పద్యనాటకాన్ని గుర్తు చేసే మరో పద్యనాటకం 'జగదేక సుందరి సామా' పద్య నాటక పుస్తక ఆవిష్కరణ 22న సాయంత్రం 6 గంటలకు టీజీవీ కళాక్షేత్రంలో ఉంటుందని, అనంతరం కళాకారులతో ఈ నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు పత్తి ఓబులయ్య తెలిపారు. రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభి స్తారని తెలిపారు. ముఖ్య అతిథులుగా శ్రీశైలం, పాణ్యం ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, గౌరు చరితారెడ్డి హాజరవుతారని తెలిపారు. కళాక్షేత్రం ఉపాధ్యక్షుడు సీవీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహ్మద్ మియా పాల్గొన్నారు.

తలారి కుమారుడిపై దాడి

• ప్రైవేటు సర్వేయర్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

ఎమ్మిగనూరు రూరల్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని టీఎస్ కూలూరు తలారి శీలమ్మ కుమారుడు మల్లికార్జునపై ప్రైవేటు సర్వేయర్ రామాంజనేయులు దాడి చేశాడు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం నుంచి బయటకు వస్తున్న సర్వేయర్ రామాంజనేయులను తమ పొలానికి చెందిన సర్వే మ్యాప్ స్కెచ్‌నే మరో వ్యక్తికి ఎలా ఇస్తారని మల్లికార్జున అడిగాడు. దీంతో ఆగ్రహానికి గురైన సర్వేయర్ రామాంజనేయులు దాడి చేశాడు. మల్లికార్జునకు గాయాలయ్యాయి. బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తలారి సంఘం నాయకులు చిన్నస్వామి మాట్లాడుతూ తలారులపై దాడి చేసిన ప్రైవేటు సర్వేయర్‌పై చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళనలు చేపడతామని తెలిపారు. తహసీల్దార్‌ను వివరణ కోరగా గొడవకు సంబంధించిన విషయం తమకు తెలియదని, విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.

భర్త, అత్తమామలపై వేధింపుల కేసు

బనగానపల్లె, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మౌనికను తనను భర్త, అత్తమామలు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మౌనిక భర్త, అత్తమామలపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య బుధవారం తెలిపారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం మిట్టమీదపల్లె గ్రామానికి చెందిన నారాయణతో రామకృష్ణాపురానికి చెందిన మౌనికకు ఒకటిన్నర సంవత్సరం కింద వివాహమైంది. కట్నంగా రూ.3లక్షల నగదు, రూ.6 తులాల బంగారు ఇచ్చారు. అయితే వివాహం అయినప్పటినుంచి భర్త నారాయణ, అత్త చంద్రావతి, మామ నారాయణ అదనంగా రూ.2లక్షలు తేవాలని శారీరకంగా, మానసికంగా హింసిస్తుండే వారు. దీంతో మౌనిక ఫిర్యాదు చేసింది. ఈ మేరకు భర్త, అత్తమామలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కొంగటి ఉప్పరి లక్ష్మణ స్వామి తెలిపారు.

రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకోవాలి

• మంత్రులు ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి
• ఆకట్టుకున్న వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రులు, కలెక్టర్, అధికారులు



స్టాల్స్‌ను పరిశీలిస్తూ..

నంద్యాల కల్చరల్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో నూతన వంగడాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం మైదానంలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కిసాన్‌మేళా కార్యక్రమాన్ని మంత్రులు, కలెక్టర్ రాజకుమారి ప్రారంభించారు. ఈ మేళాలో న్యాయ మంత్రి ఫరూక్, రోడ్లు, భవనాల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఎస్ఆర్బీసీ, తెలుగుగంగ, బానకచర్ల తదితర సాగునీటి ప్రాజెక్టులకు పునాది వేసి రాయలసీమ ప్రాంతానికి నీళ్లు అందిస్తారని అన్నారు. పోలవరం పూర్తయితే శ్రీశైలం వాటర్‌ను పుష్కలంగా రాయలసీమవాసులే వాడుకోవచ్చని మంత్రి తెలిపారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ కాలానుగుణంగా రైతులు వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులు, అధిక దిగుబడి ఇచ్చే నూతన వ్యవసాయ విధానాలు అనుసరించాలని అన్నారు. వీటి ద్వారా వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను అందిస్తోందని వాటిని వినియోగించుకోవాలన్నారు. డ్రోన్ సదస్సు ద్వారా వ్యవసాయ రంగంలో రానున్న రోజుల్లో డ్రోన్‌ల వినియోగం మరింత పెరగనుందన్నారు. డ్రోన్‌ల ద్వారా స్ప్రే చేయడం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 5.9 లక్షల ఎకరాలు సాగునీటి కాలువల కింద సాగవుతున్నాయని, రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకొని అందుకు అనుగుణంగా పంటలు వేసుకొని మంచి దిగుబడు సాధించాలన్నారు. చిరుధాన్యాలకు వ్యాల్యూ ఎడిషన్, ప్యాకింగ్, మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అంతకు ముందు కిసాన్ మేళాలో ఏర్పాటుచేసిన వ్యవసాయ ఉత్పత్తులను, ఏర్పాటుచేసిన స్టాళ్లను సైతం మంత్రులు, కలెక్టర్ పరిశీలించారు. వివిధగ్రామాల నుంచి రైతులు పండించి తీసుకొచ్చిన వ్యవసాయ ఉత్పత్తులు భళా అనిపించాయి. అనంతరం వ్యవసాయంలో నూతన ఆవిష్కరణల కోసం కృషిచేసిన శాస్త్రవేత్తలు, పరిశోధకులను మంత్రులు సన్మానించారు. ఎమ్మెల్యేలు గౌరుచరితరెడ్డి, గిత్త జయసూర్య, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ ఏడీఆర్ డా. జాన్సన్, ఆచార్యఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శారదా జయలక్ష్మీ దేవి, బోర్డు మాజీ సభ్యులు భగీరథ చౌదరి పాల్గొన్నారు. .

ప్రియుడిపై దాడిలో ప్రియురాలిదే స్కెచ్

పోలీసుల విచారణలో వెల్లడి

గోనెగండ్ల, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రియుడిపై దాడి ఘటనలో ప్రియురాలిదే పక్కా స్కెచ్ అని తేలింది. వివరాలు ఇలా ఉన్నాయి.. ఎమ్మిగనూరుకు చెందిన అరవింద డిగ్రీ చదువుతున్నాడు. అదే సమయంలో ఇంటర్ మీడియట్ చదివే అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. ఇద్దరి మధ్య ప్రేమ పెళ్లి వరకు వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న యువతి కుటుంబ సభ్యులు తీవ్రంగా మందలించారు. దీంతో వీరి మధ్య ప్రేమ ఆగిపోయింది. అయితే ఈ అమ్మాయి ప్రస్తుతం బీటెక్ చదువుతోంది. అదే కాలేజీలో తన క్లాస్‌మేట్ అయిన మరో యువకుడిని ప్రేమించింది. వీరి మధ్య కొంత కాలంగా ప్రేమ వ్యవహారం సాగుతోంది. అయితే కొన్ని రోజుల తరువాత ఆ యువతికి మొదట ప్రేమించిన అరవిందుపై ధ్యాస మళ్లింది. అతడితో మళ్లీ ప్రేమాయణం మొదలుపెట్టింది. ఈ విషయం రెండో (బీటెక్ చదివే విద్యార్థికి) ప్రేమికుడికి తెలిసింది. దీంతో రెండో ప్రేమికుడు ప్రియురాలిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. యువతి తన తప్పును కప్పి పుచ్చుకునేందుకు అరవిందే తనను వేధిస్తున్నాడని చెప్పింది. అతడిని గాజలదిన్నె ప్రాజెక్టు దగ్గరకు తీసుకువస్తానని, అక్కడ తగిన రీతిలో బుద్ధి చెప్పమని రెండో ప్రియుడికి తన పథకం చెప్పింది. దీంతో దాడి ఘటనకు రెండు రోజుల ముందు గాజులదిన్నె ప్రాజెక్టు వచ్చి ఎక్కడికి తీసుకు రావాలి.. ఎక్కడ జనసంచారం తక్కువగా ఉంది.. అని రెక్కీ నిర్వహించి వెళ్లింది. పథకంలో భాగంగా మంగళవారం ఉదయం అరవిందు ఆ యువతి కసిసి స్కూటీపై ఎమ్మిగనూరు నుంచి గాజులదిన్నెకు బయలుదేరారు. మార్గమధ్యంలో తాము ఎక్కడికి పోతుంది.. ఎంత దూరంలో ఉన్నది అంతా మెసేజ్ ద్వారా రెండో ప్రియుడికి తెలుపుతూ వచ్చింది. ఇక గాజులదిన్నె ప్రాజెక్టు చేరుకొని ఎల్లెల్సీ దగ్గర ఉన్న ముళ్ల పొదలోకి వెళ్లారు.

దీంతో రెండో ప్రియుడు తన గ్రామానికి చెందిన ఇద్దరు మిత్రులను తీసుకొని వేటకొడవలితో వచ్చి అరవిందుపై దాడి చేశారు. అరవిందు కేకలు వేయడంతో చుట్టు పక్కల పొలాల వారు రాళ్లతో దాడి చేయడంతో దాడికి పాల్పడుతున్న ముగ్గురు పారిపోయారు. దాడి మొదలు కాగానే ప్రియురాలు పరారైంది. పోలీసులు దాడి జరిగి సంఘటన తె లుసుకొని విచారణ చేపట్టారు. పోలీసుల విచారణలో ఆ యువతి నాటకమంతా బయటపడినట్టు తెలుస్తోంది. ఈ విషయంపై సీఐ గంగాధర్ వివరణ కోరగా కేసు విచారణ చేస్తున్నామని, గురువారం పూర్తి వివరాలు అందిస్తామని తెలిపారు.

లోక్ అదాలత్‌లో మొదటి స్థానం

• 7,913 కేసులు పరిష్కారం



డీజీపీ నుంచి అవార్డు అందుకుంటున్న ఎస్పీ జి. బిందుమాధవ్

కర్నూలు క్రైం, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఈ నెల 14న జిల్లాలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో 7,913 కేసులు పరిష్కరించి రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. విజయనగరం రెండో స్థానంలో, కృష్ణా జిల్లా మూడో స్థానాల్లో నిలిచాయి. ఈ సందర్భంగా ఎస్పీ జి.బిందుమాధవ్‌తో పాటు డీసీఆర్‌బీ సీఐ గుణశేఖర్‌బాబు, త్రీటౌన్ సీఐ శేషయ్య, కోర్టు మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ మనోహర్, త్రీటౌన్ కానిస్టేబుల్ జాన్సన్, తాలుకా కానిస్టేబుల్ తిక్కస్వాములను రాష్ట్ర డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమల్‌రావు బుధవారం డీజీపీ కార్యాల యంలో ప్రత్యేకంగా అభినందించి ప్రశం సాపత్రాలను అందజేశారు.

ఈ కార్యక్ర మంలో సీఐడీ అడిషనల్ డీజీ డా. రవిశం కర్ అయ్యన్నార్, లా అండ్ ఆర్డర్ ఐజీ సీహెచ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

రివర్స్‌లో వాహనం ఢీకొని మహిళ మృతి

ఓర్వకల్లు, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నన్నూరు సమీపంలో గల రాగమయూరి రోడ్డు నెంబర్ 16లో క్లాసిక్ అపార్టుమెంటులో నివాసముంటున్న గొల్ల చంద్రమ్మ (50) ఓ వాహ నం రివర్సులో ఢీకొనడంతో అక్కడి కక్కడే మృతి చెందారు. చంద్రమ్మ తన నివాసానికి సమీపంలో గొర్రెలు మేప డానికి వెళ్లారు. అనంతరం గొర్రెలను ఇంటికి తరలిస్తున్న సమయంలో రోడ్డుపై ఓ వాహనం రివర్సులో ఢీకొ ట్టింది. తలకు, చేయికి గాయాలై అక్కడి కక్కడే మహిళ మృతి చెందింది భర్త శ్రీను ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీల్‌కుమార్ తెలిపారు

అమ్మకానికి జగనన్న కాలనీలు..

• అగ్రిమెంట్‌పై విచ్చలవిడిగా విక్రయాలు
• రద్దుకు నో చాన్స్ • మేస్త్రీలే రియల్టర్లు



ఓర్వకల్లులోని జగనన్న కాలనీ లే అవుట్

ఓర్వకల్లు, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సొంతింటి కళ నెరవేర్చాలనే లక్ష్యంతో పట్టణాల్లో ఒక సెంటు, పల్లెల్లో ఒకటిన్నర సెంటుతో పట్టాలు పంపిణీ చేసింది. కానీ చాలా ప్రాంతాల్లో నివాసయోగ్యం కాని ప్రదేశాల్లో జగనన్న కాలనీలను ఏర్పాటు చేయడం, అనర్హులకు పట్టాలు ఇవ్వడంతో కాలనీలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. వైసీపీ బడా నాయకుల అండతో కొందరు ఇష్టానుసారంగా స్థలాలను ఆక్రమించుకుని ఆ స్థలాలను దళారుల ద్వారా అమ్మేసుకుని అందినకాడికి వెనకేసుకున్నారు. ఈ కోవకు చెందినవే ఓర్వకల్లు మండలంలోని జగనన్న కాలనీలు. గత ప్రభుత్వంలో ఓర్వకల్లులో ఊరి బయట జాతీయ రహదారికి సమీపంలో, నన్నూరులో రాగమయూరి సమీపాన లేఅవుట్లు వేసి జగనన్న కాలనీలను ఏర్పాటు చేశారు.

ఓర్వకల్లు మండలం పరిశ్రమల హబ్‌గా మారడంతో జగనన్న కాలనీలతో పాటు, కొన్ని సర్వే నెంబర్ల ప్రభుత్వ స్థలాలపై రియల్టర్లు, దళారుల కన్ను పడింది. గతంలో అన్ని ప్రభుత్వాలు ఇళ్ల స్థలాలను కేటాయించి ఆరు నెలల్లోగా నిర్మించుకోవాలని, లేకుంటే పట్టాలు రద్దు చేస్తామని నిబంధనలు పెట్టేవి. కానీ గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో అనర్హులకు ఏకంగా ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చేయడంతో వాటిని రద్దుచేసే అవకాశం లేకుండా పోయింది. ఐదేళ్ల వైసీపీ పాలనలో అటు వైసీపీ నాయకులు, వలంటీర్లు, ఇటు రియల్టర్లు, దళారులు బినామి పేర్లతో పలు స్థలాలను, ప్లాట్లను సొంతం చేసుకుని ఈ స్థలాలను అగ్రిమెంట్ పేరుతో విక్రయించి కోట్లు దండుకున్నారు. కూటమి ప్రభుత్వం వీటిపై దృష్టి పెడితే అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల కోసం భూమిని సేకరించే ఇబ్బందులు తప్పుతాయి. ఓర్వకల్లు జగనన్న కాలనీలో నవరత్నాల పథకంలో భాగంగా 260 మందికి, నన్నూరులో 548 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించారు. మూడేళ్ల క్రితం మోడల్ లేఅవుట్లు వేసి లబ్ధిదారులకు ఒకటిన్నర సెంట్ల చొప్పున ప్లాట్లు ఇచ్చారు. అంతా బాగానే ఉంది కానీ.. అర్హులైన లబ్ధిదారులకు కాకుండా వైసీపీ నాయకులు, వలంటీర్లు చెప్పిన వారికి ఇష్టారాజ్యంగా ఇళ్ల స్థలాలు కేటాయించారు. అప్పట్లో లబ్ధిదారులు రూ.1 చెల్లిస్తే ఆ స్థలాలను రిజిస్ట్రేషన్ కూడా చేయించి ఇచ్చేశారు. దీంతో ఐదేళ్ల తర్వాత ఈ ఇళ్ల స్థలాలను విక్రయించుకునే వెసటుబాటు కూడా కల్పించారు.

అగ్రిమెంట్లతో విక్రయాలు...

ఓర్వకల్లు, నన్నూరు జగనన్న లే అవుట్లలో మొత్తం 808 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించగా వీటిలో చాలా వరకు వైసీపీ నాయకుల బినామీలు, వలంటీర్ల బినామీలకే కేటాయించి రిజిస్ట్రేషన్ కూడా చేయించి ఇచ్చారన్న విమర్శలున్నాయి. ఈ స్థలాలు కేటాయించి మూడేళ్లు గడుస్తున్నా కొన్ని స్థలాల్లో పునాదులు కూడా నిర్మించకపోగా.. కొన్ని బేస్‌మెంట్ లెవెల్, గోడలు నిర్మించి వదిలేశారు. ఇలాంటి అసంపూర్తి నిర్మాణాలను సుమారు 350 మంది లబ్ధిదారులు బేరాలు పెట్టి విక్రయించేశారు. లోతుగా విచారిస్తే ఈ స్థలాలను కొంత మంది ఒక్కో ప్లాటుకు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలకు అగ్రిమెంట్ మీద విక్రయించారని తెలిసింది. అసలు లబ్ధిదారులు ఎక్కడో ఉంటే, తక్కువ ధరకే ప్లాటు వస్తుందని కొన్నవారు అగ్రిమెంట్లు చేసుకున్నారు.

ఈ ఇళ్ల స్థలాల్లో పునాదులు నిర్మించకుంటే కనీసం రద్దు చేసే అవకాశం కూడా లేకపోవడంతో ఈ స్థలాల విక్రయాల ద్వారా పెద్ద మొత్తంలో అక్రమార్కుల చేతులు మారినట్లు సమాచారం. ఆశ్చర్యక రమైన విషయం ఏమిటంటే ఇళ్ల నిర్మాణాలను తీసుకున్న మేస్త్రీలే రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా మారారు. వీరు అసం పూర్తి నిర్మాణాలను లబ్ధిదారుల వద్ద నుంచి తక్కువ ధరకు కొని కట్టిస్తారు. వాటిని ఇతరులకు ఎక్కువ ధరకు విక్రయించి లక్షల్లో సంపాదిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై రెవెన్యూ, హౌసింగ్ అధికారులు లోతుగా విచారిస్తే అక్రమార్కుల గుట్టు బయటపెట్టి అసలైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు వీలవుతుంది. అదేవిధంగా కొన్ని గ్రామాల్లో ఇంటి నిర్మాణాలు పూర్తి కాకపోయినా పూర్తి స్థాయి బిల్లులు చేయడం జరిగిందని సమాచారం. వీటిపై విచారణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జగనన్న కాలనీల్లో అక్రమాలపై విచారణ చేపట్టాలి



గత వైసీపీ ప్రభుత్వంలో జగనన్న కాలనీలలో చాలా వరకు అనర్హులకు, స్థానికేతరులకు ప్లాట్లు కేటాయించారు. వైసీపీ నాయకుల అండతో కొందరు అనేక అక్రమాలకు పాల్పడి రూ. లక్షలు దండుకున్నారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టి అర్హులకు న్యాయం చేయాలి.

- గోవిందరెడ్డి, ఓర్వకల్లు

అక్రమాలపై విచారణ చేస్తాం



జగనన్న కాలనీల్లో ప్లాట్లను కొందరు లబ్ధిదారులు విక్రయించినట్లు మా దృష్టికి వచ్చింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాలనీల్లో ప్లాట్లు అమ్మడం, కొనడం నేరం. దీనిపై విచారణ చేపడతాం. ఇళ్ల స్థలాల వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాలతో తదుపరి చర్యలు చేపడతాము. **- రామయ్య, హౌసింగ్ ఏఈ, ఓర్వకల్లు**



FOR SALE

కర్నూలు టౌన్ నందు పాల్ బైట్స్ (Fresh Fruits Box) బిజినెస్. డైలీ కస్టమర్స్ & ఇతర మెటీరియల్ మొత్తం కలిపి అమ్మబడును. సంప్రదించండి సెల్. **93461 11712, 88976 32937.**

AJL-202595

కావలెను

డోన్ పట్టణంలో వైష్ణవి హాస్పిటల్ నందు వర్క్ చేయుటకు నర్సింగ్ స్టాఫ్ & ఆఫీసు రిసెప్షనిస్టులు (Female) అర్జెంట్‌గా కావలెను. సంప్ర. సెల్: **90004 24310, 96124 83076**

AJL-229334

HOUSE FOR SALE

4BHK న్యూ డూప్లెక్స్ ఇండ్లు : కర్నూలు సిటీలో నందికొట్కూర్ రోడ్డుకు & సుంకేసుల డ్యాం రోడ్డుకు, 32x42 (3.08 Cents), 30x50 (3.44 Cents) సైజులలో న్యూ హౌసెస్ కలవు. తేజ : **99487 82417.**

AJL-229286

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ పేమెంట్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ **7382114647**

AJL-198498

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి



ఆంధ్రజ్యోతి

ప్రకటనల కోసం సంప్రదించండి.

మీ స్నేహితులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులకు తక్కువ ఖర్చుతో ఆంధ్రజ్యోతిలో ప్రకటన ద్వారా తెలియజేయండి.

99854 02121

స్టేడియంలో వాకర్స్‌కు ఇబ్బందులు

- స్టేడియం, క్రికెట్ అసోసియేషన్ మధ్య సమన్వయ లోపం
- క్రీడాకారులకు శాపంగా మైదానం

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): నగరంలోని అవుట్ డోర్ స్టేడియంలో ప్రతి రోజు ఉదయం వందలాది మంది వాకింగ్ చేస్తుంటారు. అయితే స్టేడియం అధికారులు, కర్నూలు క్రికెట్ అసోసియేషన్ల మధ్య సమన్వయ లోపంతో వాకర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.

● **నగర పాలక వైపు గేటుకు తాళం..** ప్రధానంగా స్టేడియంలో కొంతభాగం కర్నూలు క్రికెట్ అసోసియేషన్ క్రీడాకారులు క్రికెట్‌లో శిక్షణ పొందుతున్నారు. దీని కోసం ఇద్దరు క్రికెట్ కోచ్‌లు, ఒక ఫిట్‌నెస్ కోచ్ ఉన్నారు. క్రికెట్‌కు సంబంధించి కోచ్‌లు, నేర్చుకునే క్రీడాకారులంతా నగర పాలక కార్యాలయం వైపు మరో గేటు నుంచి స్టేడియంలోకి ప్రవేశిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి రోజు ఉదయం 5.30 గంటలకే క్రికెట్ కోచ్‌లు వచ్చి స్టేడియం గేటు తెరుస్తారు. అయితే ప్రతి సోమవారం క్రికెట్‌కు సెలవు ప్రకటిస్తారు. దీంతో ఆ రోజు గేటు తెరవకపోడంతో వాకర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. నగర పాలక కార్యాలయం వైపు నుంచి సుమారు ప్రతి రోజు 100 మందికి పైగా వస్తుంటారు. అయితే సోమవారం గేటు మూసివేయడంతో డీవీఆర్ హోటల్, ఎస్‌బీఐ మీదుగా స్టేడియంకు రావాల్సిన పరిస్థితి వస్తుందని వాకర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా స్టేడియం ముందువైపు ప్రతిరోజు ఉదయం 4.30 గంటలకే గేట్లు తెరుస్తారు..దీంతో పాటు నగర పాలక వైపు కూడా తెరవవచ్చు. అయితే ఆ పని చేయడం లేదు. దీంతో అనేక మంది వాకర్స్, క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా క్రికెట్‌కు సంబంధించి ఏవైనా మ్యాచ్‌లు జరిగే సమయంలో కూడ ఉదయం సమయంలో గేటు తెరవడం లేదు.

● **కోచింగ్ సెంటర్ల వద్ద వసూళ్లు..** స్టేడియంలో కొందరు సిబ్బంది నగరంలోని వివిద కోచింగ్ సెంటర్ల నుంచి మామూళ్లు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా స్టేడియంలో కేవలం వాకింగ్ చేసే వారితో పాటు స్టేడియంకు సంబంధించి వివిధ క్రీడాకారులకు శిక్షణ ఇస్తారు. అయితే ఈ మధ్య కాలంలో నగరంలోని ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల నుంచి స్టేడియంలోని కొందరు డబ్బులు వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా పోలీసు కానిస్టేబుల్స్, ఎస్‌ఐలకు సంబంధించి నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి అభ్యర్థులు కోచింగ్ తీసుకునేందుకు సెంటర్లకు వెళ్తంటారు. కోచింగ్ సెంటర్లలో థియరీతో పాటు క్రీడలకు సం బంధించినవి కూడ నేర్పించాలి. అయితే కోచింగ్ సెంటర్లకు అభ్యర్థులు వేలకు వేలు ఫీజులు చెల్లిస్తారు. అలాంటప్పుడు కోచింగ్ సెంటర్లు ప్రత్యేకంగా ఓ మైదానాన్ని లీజ్‌కు తీసుకుని వారికి డబ్బులు చెల్లించి అభ్యర్థులకు శిక్షణ ఇవ్వాలి. అవేమికాకుండా స్టేడియంలో కొందరు సిబ్బందికి మామూళ్లు ముట్టజెప్పి దర్జాగా స్టేడియంలోనే అన్ని రకాల శిక్షణలు ఇస్తున్నారు. ఉదయం పూట వివిద కోచింగ్ సెంటర్ల నుంచి సుమారు 500 మందికి పైగా అభ్యర్థులు రన్నింగ్, జంపింగ్‌లు వంటి శిక్షణ పొందుతుంటారు. దీంతో వాకర్స్‌కు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.


నగర పాలక కార్యాలయం వైపు స్టేడియం గేటుకు తాళం వేసిన దృశ్యం

● **మా వద్ద తాళం లేదు**

నగర పాలక కార్యాలయం వైపు ఉండే గేటు తాళం మావద్ద లేదు. క్రికెట్ అసోసియేషన్ వాళ్ల వద్దనే ఉంది. కోచ్‌లు మాత్రమే ఉదయం వచ్చి తాళం తీస్తారు. మాకు ఎలాంటి సంబంధం లేదు.

\- భూపతి, డీఎస్ఏ ప్రధాన కోచ్

● **ఎలాంటి ఇబ్బంది లేదు**

మా కోచ్‌లు ఉదయమే వచ్చి తాళం తీస్తారు. కేవలం సోమవారం మాత్రమే శిక్షణ తీసుకునే వారికి సెలవు ప్రకటించాము. అయితే గత వారం నుంచి సోమవారం కాకుండా ఆదివారానికి సెలవు ఇస్తున్నాము. మా వద్దనే కాకుండ స్టేడియం సిబ్బంది వద్ద ఓ తాళం ఉంది. మేము సెలవు ప్రకటించినప్పుడు ఆ సిబ్బంది వచ్చి తాళం తెరిచేందుకు ఆస్కారం ఉంది.

\- దేవేంద్రగౌడు, కర్నూలు క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

● **చుట్టూ తిరగలేక ఇంటికి పోతున్నాను**

రెండు రోజులుగా స్టేడియంలో వాకింగ్ చేయడానికి వస్తున్నా. అయితే తాళం వేసి ఉంది. ముందర నుంచి తాళం తీసారని చెప్పారు. చుట్టుతిరిగి స్టేడియంలోకి వెళ్లలేక ఇంటికి వెళ్తున్నారు.

\- సమీనాబి, స్థానికురాలు

ఒంటికాలిపై కార్మికుల నిరసన


ఒంటికాలిపై నిరసన తెలుపుతున్న ఇంజనీరింగ్ కార్మికులు

గూడూరు డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలు పరిష్కరించాలని నగర పంచాయతీ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమం పదో రోజుకు చేరింది. బుధవారం ఒంటికాలిపై నిలబడి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ ఇంజనీరింగ్ కార్మికులు అరవిందు, మధు, దూకేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికైన ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులు న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు బసవరాజు, షబ్బీర్ బాషా, జయన్న, మధు, హరి, ఖాజా హుసేన్, అల్లిబాషా, అంజనేయులు, పఠాన్, రజాక్ పాల్గొన్నారు.

సెమిస్టర్ పరీక్షల పరిశీలన


సెమిస్టర్ పరీక్షలను పరిశీలిస్తున్న ఉపకులపతి

కర్నూలు అర్బన్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): పర్‌మెన్ డిగ్రీ కళాశాలలో మొదటి సెమిస్టర్ పరీక్షలను ఉపకులపతి డాక్టర్ డీవీఆర్ సాయిగోపాల్ బుధవారం పరిశీలించారు. విద్యార్థులు ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకుండా చూడాలని ఇన్విజిలేటర్లకు సూచించారు. ఆయన వెంట రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు ఉన్నారు.

పీహెచ్‌సీల్లో స్టాఫ్ నర్సుల సంఖ్య పెంచాలి

కర్నూలు హాస్పిటల్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న స్టాఫ్ నర్సుల సంఖ్యను పెంచాలని ఏపీ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.శాంతి భవాని, జిల్లా అధ్యక్షురాలు ఎం.లీలావతి కలెక్టర్‌కు వినతి చేశారు. బుధవారం కొత్తగా ఎన్నికైన ఏపీ నర్సెస్ అసోసియేషన్ నాయకులు కలెక్టర్ రంజిత్ బాషాను కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అంద జేశారు. ఉమ్మడి జిల్లాలోని ఒక్కొక్క పీహెచ్‌సీలో కేవలం ముగ్గురు స్టాఫ్ నర్సులు మాత్రమే పని చేస్తున్నారని, మెటర్నిటి లీవ్‌లో వెళ్లిన సెలవు తీసుకోవాలంటే కష్టంగా ఉంటుందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పని గంటలు తగ్గించి ఒక పీహెచ్‌సీలో స్టాఫ్ నర్సుల సంఖ్యను మూడు నుంచి ఐదింటికి పెంచాలని కోరారు. అలాగే కర్నూలు జీజీహెచ్‌లో నర్సెస్ అసోసియేషన్ కార్యాలయం శిథిలావస్థకు చేరిందని దాన్ని వెంటనే మరమ్మతులు చేయించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.బంగారి, జిల్లా కోశాధికారి ఎస్.లక్ష్మీనరసమ్మ, ఈసీ సభ్యులు ఉమారాణి, డి.కృష్ణవేణి పాల్గొన్నారు.

పన్ను చెల్లింపులో జాప్యం చేయొద్దు

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థకు పన్నులు, అద్దె చెల్లింపుల విషయంలో జాప్యం చేయొద్దని నగర పాలక అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ మున్సిపల్ దుకాణాదారులకు సూచించారు. బుధవారం సి.క్యాంపు రైతుబజారు వద్దనున్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను రెవెన్యూ విభాగం అధికారులత కలిసి అదనపు కమిషనర్ పరిశీలించారు. పన్ను బకాయిలపై ఆరా తీశారు. అలాగే కాంప్లెక్స్‌కు సంబంధించి మురుగు కాలువలు, దుకాణాదారుల మరమ్మతుకు సంబంధించి పలు సమస్యలను దుకాణాదారులు ఆయన దృష్టికి తెచ్చారు. ఆయన వెంట ఆర్‌వో జునైద్, ఆర్ ఐలు భార్గవ్, రాజు, ప్రత్యేక అధికారి రాజు ఉన్నారు.

రాక్‌వుడ్ చర్చిలో క్యాండిల్ లైటింగ్ సర్వీసు

కర్నూలు కల్చరల్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఆర్ఎస్ రోడ్డులోని రాక్‌వుడ్ చర్చిలో బుధవారం క్యాండిల్ లైటింగ్ సర్వీసు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య ప్రసంగికులు రాయలసీమ డియోకేస్ బిషప్ డాక్టర్ బీడీ ప్రసాదరావు మాట్లాడుతూ యేసు ప్రభువు దైవత్వాన్ని విడిచి మానవ రూపంలో జన్మించి, అందరినీ ప్రేమించి సర్వ మానవాళికి ప్రేమ మార్గాన్ని బోధించారన్నారు. పాపులను రక్షించి పరలోకంలో నిత్య జీవం పొందే మార్గాన్ని చూపాలన్నారు. కార్యక్రమంలో క్వాయర్ డైరెక్టర్లు డాక్టర్ సుప్రియ, డాక్టర్ శామ్యూల్ సంగీత సారథ్యంలో క్వయర్ బృందం మధురమైన గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో చైర్మన్ క్రిస్మస్ కమిటీ కన్వీనర్ ఆనందరావు, వైస్ చైర్మన్ బెంజిమిన్ రాజు, కోశాధికారి స్వరూప్ సిన్హా, ఎగ్జిక్యూటివ్ కమిటి మెంబర్ వై.జే.మనోహర్, పాస్టర్లు, చర్చి పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థికి పరామర్శ

ఓర్వకల్లు, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లు రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి సుమంత్‌ను బుధవారం పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు ఎస్‌వీ కృష్ణారెడ్డి, ఆదినారాయణరెడ్డి, బాబురావు, నాగేశ్వరయ్య, శ్రీనివాసరెడ్డి జాగీదర్ పరామర్శించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

బహిరంగ ప్రకటన

యిందు మూలముగా యావన్మందికీ తెలియజేయడము ఏమనగా, శ్రీమతి షేక్ రహమతున్నిసా, సహరాన్ నగర్, మామిదాలపాడు గ్రామములోని ప్లాటు నెం.82ఏ ను డాక్యుమెంట్ నెం.2661/1996 ద్వారా యస్.సుబ్బారావు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డరు అయినటువంటి యస్.అబ్దుల్ రహీం ద్వారా కొనడం జరిగింది. ఆమె చనిపోయినది. పై తెలిపిన ప్లాట్ నెం.82ఏ ను మరల యస్.సుబ్బారావు కుమారుడైనటువంటి యం.రామమోహనరావు డాక్యుమెంట్ నెం.10049/2016 ద్వారా కొరకు ముక్కల చెన్నారెడ్డికి అమ్మడం జరిగింది. ప్లాటు నెం.82ఏ డబుల్ రిజిస్ట్రేషన్ అయినందువలన శ్రీమతి షేక్ రహమతున్నిసా వారసులు, అయిన ఆమె కుమారులు, షేక్ అబ్దుల్ నజీర్, షేక్ అబ్దుల్ మజీద్ మరియు కొరకుముక్కల చెన్నారెడ్డి కలిసి ప్లాట్ నెం.82ఏను చెట్ల శేషిరెడ్డి కి డాక్యుమెంట్ నెం.11980/2018 ద్వారా అమ్మడం జరిగింది. చెట్ల శేషిరెడ్డి ప్లాట్ నెం.82ఏ ను ఎ.తిప్పయ్య నాయుడు మరియు యల్లాల స్రవంతి కి డాక్యుమెంట్ నెం.13008/2020 ద్వారా అమ్మడం జరిగింది.

పై తెలిపినటువంటి ఎ.తిప్పయ్యనాయుడు మరియు యల్లాల స్రవంతి ఇద్దరు కలిసి M/s. Can Fin Homes Limited, Kurnool Branch నందు లోను తీసుకోవడమైనది. ఇప్పుడు ఈ ప్లాటు నెం.82ఏ లో కట్టినటువంటి ఇంటి నెం.91/435-58-2 ను యస్.అబ్దుల్ గఫూర్, తండ్రి యస్.అబ్దుల్ సలాం, ఇంటి నెం.52-76-బి, నియర్ కింగ్ మార్కెట్, కర్నూలు వారు పైన తెలిపిన ఎ.తిప్పయ్యనాయుడు మరియు యల్లాల స్రవంతి దగ్గర నుంచి మా క్లయింట్ అయినటువంటి SBI, RASMECC, KURNOOL వారి నుండి లోన్ ద్వారా కొనవలెను అని నిర్ణయించుకున్నారు. కావున దానికి సంబంధించి ఎవరికైనా అక్షేపణలు ఉన్నయెడల 15 రోజుల లోపల క్రింద తెలిపిన అడ్రస్సుకు గాని లేదా సెల్ నెంబరుకు గాని తెలుపవలెను, లేనియెడల ఎటువంటి అక్షేపణలు లేవు అని భావించబడును.

షెడ్యూలు : కర్నూలు డి కర్నూలు సబ్.డి మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన మామిదాలపాడు గ్రామములోని సర్వే నెం. 118/1, 118/3, 119/1, 119/2 లోని 82ఏ ప్లాటులో నిర్మించిన ఇంటి నెం. 91/4-35-58-2 కు హద్దులు. తూర్పు : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, పడమర : ప్లాటు నెంబరు 83, ఉత్తరం : ప్లాటు నెంబరు 89, దక్షిణం : ప్లాటు నెంబరు 82.

ఈ నలుదిశలకు లోనైన కొలతలు :- తూ-ప : 40 అడుగులు, ఉ-ద : 30 అడుగులు. ఈ ప్లాటు విస్తీర్ణం 1200 చ.అ.లేక 133.33 చ.గ.లు.

కె.వెంకటేశ్వర్లు, అడ్వకేటు, డోర్ నెం : 40-837-సి, యస్.బి.ఐ. మెయిన్ బ్రాంచ్ దగ్గర, కర్నూలు. సెల్ నెం : 94402 45022.

మంచి ఫలితాలు సాధించాలి

కోడుమూరు రూరల్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోడుమూరు అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ షాకీర్, క్రిష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ సహకారంతో స్టడీ మెటీరియల్ పుస్తకాలను అందజేశారు. హెచ్ఎం తైమూర్ బాషా అధ్యక్షతన నిర్వహించిన పుస్తకాల పంపిణీలో వారు మాట్లాడారు. పదో తరగతిలో 560 మార్కులు సాధించే విద్యార్థులకు కేడీసీ తరపున నగదు పారితోషికం అందజేస్తామని హామీ ఇచ్చారు. హెచ్ఎం తైమూర్ బాషా, తెలుగు ఉపాధ్యాయుడు నవీన్‌పాటి యాదవ్ మాట్లాడారు. టీడీపీ నాయకుడు హనుమంతప్ప, కేడీసీ జయరాం, ఉసేనప్పస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలి


మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): రైతులకు, సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా బ్యాంకర్లను సూచించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్లకు సంబంధించిన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ (డీసీసీ) జిల్లా స్థాయి సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రుణాల మంజూరులో పంజాబ్ నేషనల్ బ్యాంకు, యూకో బ్యాంకు, ధనలక్ష్మి బ్యాంకు, ఐడీబీఐ, కరూరు వైశ్య బ్యాంకు, కోఆపరేటివ్ బ్యాంకులు వెనుకబడి ఉన్నాయని, పురోగతి సాధించాలని సంబంధిత బ్యాంకు అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం, విశ్వకర్మ యోజన పథకాలకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 31వ తేదీ నాటికి పరిష్కరించాలన్నారు. టిడ్కో గృహాలకు సంబంధించి బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న ప్రక్రియలను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామచంద్రరావు, నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా డిస్ట్రిక్ట్ ఆఫీసర్ గిరిధర్ బెహేరా, కెనరా బ్యాంకు రీజనల్ మేనేజర్ సుశాంత్ కుమార్, జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

'వర్క్ అడ్జెస్ట్‌మెంటు సరికాదు'

కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఉపాధ్యాయులను వర్క్ అడ్జెస్ట్‌మెంటు చేయడం సరికాదని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వీవీ వెంకట్రాముడు, ప్రధాన కార్యదర్శి గట్టు తిమ్మప్ప బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఇలాంటి అనాలోచిత నిర్ణయాన్ని వెంటనే ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులను వర్క్ అడ్జెస్ట్‌మెంటు పేరుతో విద్యాసంవత్సరం మధ్యలో ఇతర పాఠశాలలకు పంపడం సబబుగా లేదన్నారు.

రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలి


కేంద్ర మంత్రి గడ్కరికి వినతి పత్రం ఇస్తున్న ఎంపీ నాగరాజు

కర్నూలు అర్బన్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కర్నూలు నుంచి బళ్లారి వెళ్లె రహదారి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీని ఎంపీ బస్తిపాటి నాగరాజు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ రోడ్డు ఏర్పాటు చేయడం ద్వారా ఏపీ, కర్నాటక అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కర్నూలు నుంచి బళ్లారి హైవే ఏర్పాటు చేయడంతోపాటు బెంగళూరు నుంచి హైదరా బాదు హైవేలో ఆరు లైన్ల రోడ్డు వేయాలని, జిల్లా మీదుగా వెళ్తున్న సూరత్ టు చైన్నై హైవేలో ఇన్ అండ్ అవుట్ సర్వీసు రోడ్లను ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి గడ్కారి ఎంపీ వినతిపై సానుకూలంగా స్పందించారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి: టీజీ వెంకటేష్

కర్నూలు కల్చరల్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): నగరంలో సంకల్ భాగ్ సమీపంలోని హరిహర క్షేత్రంలో ఈనెల 30 నుంచి ప్రారంభం కానున్న 19వ వార్షిక శ్రీవారి బ్రహ్మోత్సవాలను భక్తులు విజయవంతం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ పిలుపునిచ్చారు. బుధవారం హరిహర క్షేత్రంలో ఆయన బ్రహ్మోత్సవాల పోస్టర్లు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సండేల్ చంద్రశేఖర్, ఇతర ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ హరిహర క్షేత్రంలో గత 19 ఏళ్లుగా శ్రీదేవీ భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారికి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. బ్రహ్మోత్సవాల ఆరంభ రోజున ధ్వజారోహణం సమయంలో, అలాగే చివరి రోజు స్వామివారి చక్రస్నానం జరిగే రోజు అలయంపైన గరుడ పక్షి ప్రదక్షిణ చేయడం భక్తులు చూసి తరించాల్సిన విషయమని చెప్పారు. అలాగే రథసప్తమి రోజున స్వామివారి మూల విరాట్టు పాదా లపై సూర్య కిరణాలు పడటం మరో విశేషమని అన్నారు. పది రోజుల పాటూ నిర్వహించే బ్రహ్మోత్సవాలలో నగర ప్రజలతోపాటూ చట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నాలని ఆయన కోరారు. నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సండేల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాల్లో స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు, అలంకరణలు, వాహన సేవలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షుడు చెరువు వెంకట దుర్గాప్రసాద్, గౌరవ సలహాదారు కృష్ణ జ్యోతి, ఇతర ప్రతినిధులు చల్లా నాగరాజ శర్మ, నాగులవరం రాజశేఖర్, శ్యామసుందరరావు, రెంట చింతల సుధాకర్ శర్మ, ఆలయ మేనేజరు రాధాకృష్ణ పాల్గొన్నారు.


పోస్టర్లను విడుదల చేస్తున్న టీజీ వెంకటేశ్, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

టీడీపీ నాయకుడికి ఎమ్మెల్యే నివాళి


నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే దస్తగిరి, విష్ణువర్ధన్ రెడ్డి

గూడూరు డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెంచికలపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు చిదంబర రెడ్డి బుధవారం గుండె పోటుతో మృతి చెందారు. మృతదేహానికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జిల్లా టీడీపీ సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిదంబర రెడ్డి మృతి పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జె సురేష్, గోపాల్ రెడ్డి, కృష్ణ, ఎంపీటీసీ మద్దిలేటి, అలీఫ్ బాషా, రవి, నాగేష్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు స్వెటర్లు పంపిణీ


వృద్ధులకు స్వెటర్లను పంపిణీ పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

కర్నూలు హాస్పిటల్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): నగరంలోని గాయత్రీ ఎస్టేట్‌లో ఉన్న గురుదత్త పాలి క్లీనిక్‌లో నిరుపేద వృద్ధులు, చిన్నారులకు సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ బి.శంకర్‌శర్మ స్వెటర్లు, మంకీ క్యాప్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వృద్ధులు, పిల్లలు ఉదయం 10.30 గంటల తర్వాత బయటకు రావాలని సూచించారు. చలికాలంలో తెల్లవారు జామున గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని, కాబట్టి వాకింగ్ చేసేవారు జాగ్రత్తలు పాటించాలన్నారు.

అనాథలకు దుప్పట్ల పంపిణీ


దుప్పట్లను పంపిణీ చేస్తున్న సీఈవో కబీర్ బాషా

కర్నూలు, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): జలవనరుల శాఖ కర్నూలు ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ (సీఈ) కబీర్ బాషా బుధవారం అనాథలకు దుప్పట్లను అందజేశారు. కొత్తగా కొనుగోలు చేసిన దుప్పట్లను ఆయన నగరంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్, కలెక్టరేట్, పాత బస్టాండ్ తదితర ప్రాంతాల్లో పంపిణీ చేశారు. చలిలో వణికిపోతూ నిద్రపోతున్న అనాథలకు దుప్పటి కప్పి చలి నుంచి రక్షణ కల్పించారు. ప్రతి ఏటా చలికాలంలో అనాథలు, నిరాశ్రయులకు దుప్పట్లను పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందని కబీర్ బాషా తెలిపారు.

సామాజిక సమస్యల అక్షర రూపాలే అజీజ్ కథలు

కర్నూలు కల్చరల్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): సామాజిక సమస్యలకు అక్షర రూపాలుగా రచయిత అజీజ్ రాసిన కథలు నిలుస్తాయని క్లస్టర్ యూనివర్సిటీ వీసీ డీవీఆర్ సాయిగోపాల్ అన్నారు. బుధవారం నగరం లోని కేవీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల్లో క్లస్టర్ వర్సిటీ ఆధ్వర్యంలో, కర్నూలుకు చెందిన నవలా రచయిత ఎస్‌డీవీ అజీజ్ రాసిన 'అజీజ్ కథలు' కథల సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య సాయిగోపాల్ పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ సమాజంలో జరిగే అనేక విషయాలను రచయిత చూసే కోణం వేరుగా ఉంటుందని, ఆదిశగా అజీజ్ మంచి కథలు రాస్తున్నారని ప్రశంసించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య మాట్లాడుతూ రచయిత అజీజ్ సుమారు నాలుగు దశాబ్దాలకు పైగా రాస్తూ తనదైన శైలితో ముందుకు పోతున్నారని అన్నారు. సిల్వర్ జూబ్లీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బీవీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ రాసి కన్నా వాసి గొప్పదని, అజీజ్ కథలు పాఠకులపై మంచి ముద్రను వేస్తాయని అన్నారు. పుస్తక రచయిత ఎస్‌డీవీ అజీజ్ మాట్లాడుతూ సాహితీ రంగంలో అనేక మంది ప్రోత్సాహం ద్వారానే ఈ స్థాయికి చేరుకున్నానని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకురాలు డాక్టర్ వింధ్యా వాసిని దేవి పుస్తక సమీక్ష చేయగా, అధ్యాపకులు డాక్టర్ దండెబోయిన పార్వతీదేవి, డాక్టర్ షామీదాబేగం, జయలక్ష్మిలు పుస్తకంలోని కథలను సమీక్షించారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న క్లస్టర్ యూనివర్సిటీ వీసీ తదితరులు

యువతికి మెరుగైన చికిత్స


మాట్లాడుతున్న డాక్టర్ చైతన్య పవన్ కుమార్

కర్నూలు హాస్పిటల్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): సెకండరీ ఇమ్యూనో థ్రాంబోసైటోపియా జబ్బుతో బాధపడుతున్న ఓ యువ తికి అగ్రసేనీ హాస్పిటల్‌లో డాక్టర్ చైతన్య పవన్ కుమార్ సింగ్ మెరుగైన చికిత్స అందించి ప్రాణాన్ని కాపాడారు. దేవనకొండ మండలం బండగట్టుకు చెందిన 18 ఏళ్ల యువతి గత రెండేళ్ల నుంచి తీవ్ర జ్వరం, ఒళ్ల నొప్పులతో ప్లేట్‌లైట్స్ కౌంట్ తగ్గుదలతో బాధపడుతుంది. రెండు నెలల క్రితం నగరంలోని న్యూ అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో ఉన్న అగ్రసేనీ హాస్పిటల్‌కు రోగిని తీసుకుని తల్లిదండ్రులు వచ్చారు. అక్కడ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సీనియర్ ఫీజీషియన్ డాక్టర్ చైతన్య పవన్ కుమార్ సింగ్ రోగిని పరీక్షించారు. పరీక్షల్లో రోగికి 10వేల మందిలో ఒకరికి వచ్చే సెకండరీ ఇమ్యూనో థ్రాంబోసైటో ఫినీయా జబ్బు ఉన్నట్లు డాక్టర్ గుర్తించారు. సెకండరీ ఇమ్యూనో జబ్బుతోపాటు థైరాయిడ్ కూడా ఉండటంతో డాక్టర్ రిమిప్లాస్టిక్ మందు థైసోయిన్ మందులతో పాటు థైరాయిడ్ మందులతో చికిత్స ప్రారంభించారు. రెండు నెలల క్రితం 18వేల ప్లెట్‌లెట్ చికిత్స అనంతరం 1.50 లక్షలుగా ప్లెట్‌లెగట్ కౌంట్ నమోదు కావడంతో రోగి కోలుకున్నట్లు డాక్టర్ చైతన్య పవన్ కుమార్ సింగ్ బుధవారం వెల్లడించారు. జబ్బు నయమై ప్లెట్‌లెట్ కణాలు బాగా పెరిగినట్లు తెలిపారు.

కుర్చీల వితరణ

కర్నూలు హాస్పిటల్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): విష్ణుసేన నాయకుడు తెలుగు శేషన్న ఆధ్వర్యంలో కర్నూలు మెడికల్ కాలేజీలోని ఫోరెన్సిక్ విభాగానికి కుర్చీలను వితరణ చేశారు. బుధవారం ఈ.తాండ్ర పాడుకు చెందిన తెలుగు శేషన్న ఫోరెన్సిక్ హెచ్‌వోడీ డాక్టర్ సాయిసుధీర్‌కు 20 కుర్చీలు, రెండు ఆఫీసు టేబుళ్లను అందించారు. నాయకులు రసూల్‌ఖాన్, రామాంజనేయులు, కోడుమూరు ఐటీడీపీ అధ్యక్షుడు కృష్ణ, కర్నూలు మండల తెలుగు యువత అధ్యక్షుడు సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

సి.బెళగల్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా రిసోర్స్‌పర్సన్ గిద్దేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో ఈవోఆర్డీ ఈశ్వరస్వామి అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ , వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంపీడీవో రాణెమ్మ, సూపరింటెండెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వసతుల కల్పనకు చర్యలు: కమిషనర్

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): పాతబస్తీలోని ఉస్మానియా కళాశాల మైదానంలో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. బుధవారం సంబంధిత కార్పొరేటర్లతో కలిసి మైదానాన్ని కమిషనర్ పరిశీలించారు. కార్పొరేటర్లు జుబేర్ అహ్మద్, యూనుస్‌బాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జిలాని ఉన్నారు.

రిపబ్లిక్ డే క్యాంపునకు ట్రైనర్‌గా హేమ దుర్గ

కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): లక్ష్మీపురంలోని రిడ్జ్ పాఠశాల ఎన్‌సీసీ ఏఎన్‌వోగా విధులు నిర్వహిస్తున్న థర్డ్ ఆఫీసర్ హేమ దుర్గ ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే క్యాంపు ట్రైనర్‌గా ఎంపిక కావడంపై పాఠశాల సీఈవో గోపినాథ్ అభినందించారు. రెండు తెలుగు రాష్ట్రాల ఎన్‌సీసీ క్యాడెట్స్ ఢిల్లీలో జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొనే కాన్టిజెన్స్‌కు ఎన్‌సీసీ ఆఫీసర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పాఠశాల డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపాల్ రాజ్‌కమల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **మైఫర్ కళాశాల విద్యార్థి ఎంపిక:** కర్నూలు నగరంలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం బీకాం చదువుతున్న ఏకే హర్షవర్ధన్ రిపబ్లిక్ డే పేరేడ్‌కు ఎంపికైనట్లు మైఫర్ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్, ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్‌ను ఆయన అభినందించారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో రాణించాలి

కర్నూలు స్పోర్ట్స్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా హ్యాండ్‌బాల్ పోటీల్లో క్రీడాకారులు రాణించాలని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.రామాంజనేయులు అన్నారు. బుధవారం బీ.క్యాంపు క్రీడా మైదానంలో జిల్లా జట్టు ఎంపికలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పి.సువర్ణ, క్రీడా సంఘాల ప్రతినిధులు బడే సాహేబ్, సురేష్, జయలక్ష్మి పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ ఉమెన్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్‌గా మంజులదేవి



కర్నూలు హాస్పిటల్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఉమెన్ వింగ్ స్టేట్ ప్రెసిడెంటుగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా పని చేస్తున్న డి.మంజుల దేవి నియమితులయ్యారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.హుశేన్‌మియా ఈ మేరకు అనంతపురం నుం చి బుధవారం నియమిస్తూ ఓ ప్రకటనలో విడుదల చేశారు. పజల స్వేచ్ఛ, హక్కులను కాపాడేందుకు ఎల్లవేళలా కమిషన్ సిద్ధంగా ఉంటుందని రాష్ట్ర అధ్యక్షుడు హుశేన్‌మియా తెలిపారు.

టెంకాయల వేలం

కోడుమూరు రూరల్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోరంట్ల లక్ష్మీమాధవస్వామి ఆలయంలో టెంకాయల విక్రయానికి బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. ఆలయ ఈవో గుర్రెడ్డి అధ్వర్యంలో చేపట్టిన వేలంలో సుమారు 10 మంది డిపాజిట్ చెల్లించి పాల్గొన్నారు. ఇందులో మద్దిలేటిరెడ్డి అనే వ్యక్తి రూ.7.10 లక్షలకు వేలాన్ని కైవసం చేసుకున్నాడు. పాటదారుడు వచ్చే ఏడాది జనవరి 25 నుంచి ఏడాది పాటు టెంకాయలు విక్రయించుకోవడానికి హక్కు ఉంటుందని ఈవో తెలిపారు. కాగా గతేడాది టెంకాయల వేలం రూ. 2.75 లక్షలకు పలికింది. వేలాన్ని దేవదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ రమేశ్ పర్యవేక్షించారు.


వేలం నిర్వహిస్తున్న ఆలయ అధికారులు

ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలి

తుగ్గలి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కూలీలందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఏపీవో హేమసుందర్ సూచించారు. బుధవారం తుగ్గలి ఏపీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు పనులకు వచ్చిన వారి పేర్లను మాత్రమే మస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలన్నారు. ఈసీ ప్రదీప్ కుమార్, టీఏలు రామకృష్ణ, రామాంజి, చంద్ర, జయరాం, ఫరీదప్ప ఉన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

మద్దికెర, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈవో రంగస్వామి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం జడ్పీ బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. చదువులో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, చదువుతో పాటు క్రమశిక్షణతో కూడిన విద్య అందించాలన్నారు. హెచ్‌ఎం దేవేంద్రప్ప ఉన్నారు.

సభ్యత్వంతో కుటుంబానికి ఆసరా


జొన్నగిరిలో సభ్యత్వం చేస్తున్న టీడీపీ నాయకులు

తుగ్గలి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కుటుంబానికి ఆసరాగా ఉంటుందని టీడీపీ సీనియర్ నాయకుడు బాలన్న, విద్యాకమిటీ చైర్మన్ రవికుమార్, లక్ష్మణస్వామి యాదవ్, బలరాముడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్నజొన్నగిరిలో ఇంటింటికి తిరిగి టీడీపీ సభ్యత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షలు ఇన్సూరెన్స్ వస్తుందన్నారు. అలాగే పార్టీ ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుందన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సంగాల కృష్ణ, నాగరాజు, జయరాముడు, తిరుపాల్, అంజి తదితరులు ఉన్నారు.

విరాళాలు ఇచ్చి సహకరించండి

పత్తికొండ టౌన్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐకి ప్రజలు విరాళాలు అందచేసి, సహకరించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, మండల కార్యదర్శి రాజా సాహెబ్ కోరారు. బుధవారం పట్టణంలో విరాళాలు సేకరించారు. పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కారన్న, తిమ్మయ్య, ఈరన్న, ఏఐవైఎఫ్ నాయకులు హనుమేష్, విజయ్, ఎంకే సుంకన్న, నాగన్న, కృష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీ అంటువ్యాధి కాదు..


ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది, ప్రజలు

ఆలూరు, డిసెంబరు18 (ఆంధ్రజ్యోతి): హెచ్‌ఐవీ అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని వైద్యుడు శ్రీకాంత్ అన్నారు. బుధవారం పట్టణంలోని పాత బస్టాండు వద్ద ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమ ఆర్డీప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాజెక్టు మేనేజర్ మాలిక్, సిబ్బంది అనిత, రంగన్న, సావిత్రి, ఎర్రిస్వామి, వెంకటేష్, త్రివేణి పాల్గొన్నారు.

సీసీఐ నిబంధనలను సడలించాలి

ఆదోని అగ్రికల్చర్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పత్తి కొనుగోళ్లలో సీసీ నిబంధనలను సరళించాలని రైతు సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం మాట్లాడుతూ సీసీఐ నిబంధనలతో చాలామంది రైతులు పత్తిని బయటి వ్యాపారులకు తక్కువ ధరలకే అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పత్తి ధర రూ.7,200లకు మించి పత్తి వ్యాపారులు కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన విత్తనాలు ఎరువుల ధరలు, ఖర్చులతో ఈ ధరలు సరిపోవన్నారు. తేమశాతం అధికంగా ఉందని, కొద్దిగా ఎర్రగా, నల్లగా ఉన్న సీసీఐ అధికారులు రైతులను వెనక్కి పంపుతున్నారన్నారు. ప్రభుత్వం పునరాలోచించి పత్తి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఆస్పరి పోలీసులకు అవార్డు

ఆస్పరి, డిసెంబరు18 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద హత్య కేసును ఛేదించిన ఆస్పరి సీఐ హనుమంతప్ప, మస్తాన్ వలి, పోలీసు సిబ్బందికి డీజీపీ ద్వారక తిరుమలరావు అవార్డు ఇచ్చారు. ఈ ఏడాది జూలై 28న మండలంలోని చిన్నహోతూర్ గ్రామ సమీపంలో మసీదుపురం గ్రామానికి చెందిన పెంటయ్యను హత్య చేసి డ్రమ్ములో కుక్కి వంకలో పారవేశారు. ఈ హత్య అప్పట్లో సంచలనంగా మారిది. అయితే వారంలోపే ఎస్పీ బిందు మాధవ్ సహకారంతో నిందితులను అరెస్టు చేశారు. నాటి డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ హనుమంతప్ప కానిస్టేబుళ్లు అక్బర్, అగస్టీన్, గోవర్ధన్ సింగ్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మన్న, రాము, ఆంజనేయులు, మల్లికార్జున కానిస్టేబుల్‌ను డీజీపీ అభినందించారు.

సదస్సులను వినియోగించుకోండి

ఆలూరు రూరల్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని తహసీల్దార్ గోవింద్ సింగ్ అన్నారు. బుధవారం హులేబీడు సచివాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సమస్యలున్న రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు అందజేయాలని సూచించారు. హులేబీడు గ్రామంలో బీరప్ప కాలనీకి దారి చూపాలని టీడీపీ నాయకులు కేశన్న, వీరేశ్, ఈరన్న, బీరప్ప, మల్లికార్జున వినతిపత్రం అందజేశారు. సర్పంచ్ మంజమ్మ, సర్వేయర్ అరుణ జ్యోతి, వీఆర్వోలు రవికుమార్ వన్నూరప్ప, మహేంద్ర, లోకేవీర్, ఆనంద్, లింగన్న పాల్గొన్నారు.

సమస్యలపై వినతులు అందజేయండి

తుగ్గలి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): సమస్యలుంటే ప్రజలు వినతులు అందజేయాలని సూపరింటెండెంట్ మహబూబ్ బాషా తెలిపారు. బుధవారం తుగ్గలి ఎంపీడీవో కార్యాల యంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రశాసన్ గావో కి ఓర్ కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి 24వ తేదీ వరకు ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు.

భూ సమస్యలను పరిష్కరిస్తాం

తుగ్గలి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రైతుల భూసమస్యలన్నింటిని పరిష్కరిస్తామని స్పెషల్ అధికారి సుధాకర్, తహసీల్దార్ రమాదేవి అన్నారు. బుధవారం కడమకుంట్లలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి అర్జీలను స్వీకరించారు. చుక్కల భూముల సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరారు. సర్పంచ్ మస్తాన్‌బీ, టీడీపీ నాయకులు ఫక్కీరప్ప పాల్గొన్నారు.



మండలంలోని హత్తిబెళగల్ చెరువు వద్ద హత్తిబెళగల్-హర్ద్రగేరి రహదారిలోని వంతెన కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. భారీ వర్షాలు రావడంతోనే ఇలా అయిందని స్థానికులు అంటున్నారు. ఎక్కడా ప్రమాద సూచికలు కూడా లేవు. రాత్రిళ్లు ఇక్కడ వంతెన లేని విషయాన్ని గమనించని వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నూతన వంతెనను నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- ఆలూరు రూరల్(ఆంధ్రజ్యోతి).**



ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ భవనాలు నిర్వహణ లేక శిథిలమవుతున్నాయి. 30 ఏళ్ల కిందట వీటిని ఉద్యోగుల నివాసాలకు నిర్మించారు. అయితే ఎవరూ ఉండకపోవడంతో ఇలా మారిపోయి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. భవనాలకు అధికారులు మరమ్మతులు చేయించి ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. **- దేవనకొండ (ఆంధ్రజ్యోతి)**

నిరుపయోగంగా ఆయకట్టు

- ముళ్ల కంపలతో నిండిపోయిన భూములు
- గతంలో వరి సాగు


జొన్నగిరి చెరువులో సమృద్ధిగా నీరు

కంపచెట్లతో ఉన్న ఆయకట్టు

తుగ్గలి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది భారీ వర్షాలు కురవడంతో మండలంలోని జొన్నగిరి చెరువు పూర్తిగా నిండింది. చెరువు కింద దాదాపు 192 ఎకరాల ఆయకట్టు ఉంది. 368 మంది రైతులకు పొలాలు ఉన్నాయి.అయితే పిల్ల కాలువలు లేకపోవడం, ఆయకట్టు భూముల్లో ముళ్ల కంప విపరీతంగా పెరిగిపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి.

కంప చెట్లతో నిండిన ఆయకట్టు

భూములు ఏళ్లతరబడి సాగుకు నోచుకోకపోవటంతో పొలాలన్నీ ముళ్లకంపతో నిండిపోయాయి. 20 ఏళ్ల క్రితం ఈ పొలాల్లో వరి పండించేవారు. అపంతనం చెరువులో నీరు లేకపోవడం, కాలువలు లేక బీడుగా మారి, కంప చెట్లు పెరగిపోయాయి. గత వైసీపీ ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి చెరువుల మరమ్మతులు చేసినా ఆయకట్టులోని కంప చెట్లను తొలగించలేదు. ఈ కంపచెట్లను తొలగించి, పొలాలను సాగు చేయాలంటే రూ.లక్షలు ఖర్చు అవుతుందని, ప్రభుత్వం సాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

మా పెద్దలు వరి పండించేవారం



మా పెద్దలు ఈ భూముల్లో వరి పండించేవారు. ఆ అన్నంతోనే మేము జీవించాం. మిగతా వాటిని విక్రయించే వారం. **- బాలన్న, ఆయకట్టు రైతు, జొన్నగిరి**

నిధులు ఇస్తే అభివృద్ధి చేస్తా



చెరువు, ఆయకట్టు ఆయకట్టు అభివృద్ధికి నిధులు ఇస్తే కంపచెట్లు తొలగించి సాగులోకి తెస్తాం. గతంలో మాదిరిగా వరి పండించవచ్చు. **- గుంత రంగస్వామి, సాగునీటి సంఘం అధ్యక్షుడు, జొన్నగిరి**

నేడు పత్తికొండలో రెవెన్యూ సదస్సు

పత్తికొండ టౌన్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రెవెన్యూ క్వార్టర్స్ రెండో సచివాలయం వద్ద గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎంఎ రమేష్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. ఉదయం 10 గంటలకే ప్రారంభమవుతుందని, రైతులు అర్జీలు ఇవ్వాలని కోరారు. వీఆర్వో సాగర్ రెడ్డి, భాసా, రంగస్వాములు పాల్గొన్నారు.

సాగు నీరందిస్తాం..

ఆదోని, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆలూరు బ్రాంచ్ కెనాల్ పరిధిలో 50వేల ఎకరాలకు సాగునీరందస్తామని టీడీపీ ఆలూరు ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్, ఆలూరు డీస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు నగుడీన కిష్టప్ప, డేగల పాడు మీసాల రామాంజినేయులు అన్నారు. బుధవారం వీరభద్ర గౌడ్‌ను సన్మానించారు. సాగునీటి సంఘం అధ్యక్షుడు దానప్ప, బెల్లం కొండ చంద్ర, టీడీపీ అధికార ప్రతినిధి కృష్ణం నాయుడు, భూపాల్, తిమ్మయ్య, పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రణాళిక రూపొందించండి

- శిక్షణా శిబిరంలో అబ్జర్వర్ వెంకటరమణ



మాట్లాడుతున్న అబ్జర్వర్ వెంకటరమణ

మద్దికెర, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి ప్రణాళికను రూపొందించుకోవాలని అబ్జర్వర్ వెంకటరమణ సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ సౌజన్యంతో ఏపీఎస్ఐఆర్‌డీ ఆధ్వర్యంలో సర్పంచులు, కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులకు నిర్వహిస్తున్న శిక్షణను ఆయన తనిఖీ చేశారు. నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని, విజన్-2047లో భాగంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు ఉద్యోగులు సమష్టిగా పని చేయాలన్నారు. ఏపీఎం రామాంజనేయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌభాగ్యలక్ష్మి, కార్యదర్శులు శివకుమార్, సుదాకర్, పరమేశ్వరప్ప, సర్పంచులు బండారు సుహాసిని, కల్పన కారుమంచి మల్లికార్జున, బురుజుల విజయుడు, హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్‌బాషా, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లతో కాలక్షేపం...

ఓ వైపు శిక్షణా తరగులు నిర్వహిస్తుంటే కొందరు ఉద్యోగులు సెల్‌ఫోన్లతో కాలక్షేపం చేస్తూ కనిపించారు. ఎవరేం చెబితే మాకేమి అన్నట్లుగా వీరి వ్యవహార శైలి ఉందని చూసినవారు అంటున్నారు. ఇలా అయితే ఇక శిక్షణ ఎందుకని వారు చెప్పేది వినకపోతే ఉద్యోగులు ఏం పని చేస్తారని విమర్శలు ఉన్నాయి. ఎంపీడీవో, ఈవోఆర్డీ లేకపోవటం వల్లే ఇలా జరుగుతోందని సమాచారం.

కొనసాగుతున్న ఎస్‌ఏ-1 పరీక్షలు


ఆర్‌ఆర్‌లేబర్ కాలనీలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

ఆదోని అగ్రికల్చర్, డిసెంబరు18 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలో సెల్ఫ్ అసెస్మెంట్ ఫార్మేటివ్ టర్మ్-1పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతు న్నాయి. ఈనెల 11వ తేదీ నుంచి ఒకటో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో శ్రీనివాసులు తెలిపారు. బుధవారం సైన్స్ పరీక్షను నిర్వహిం చామని, ఈనెల 17న గణితం పేపర్ లీక్ కావడంతో 20వ తేదీన మరలా నిర్వహిస్తామన్నారు. ఆదోని నియోజక వర్గంలో 130 పాఠశాలల్లో 96వేల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఎంఈవో తెలిపారు.

రోగ నిరోధక మందు పంపిణీ


మందు పంపిణీ చేస్తున్న నాయకులు

ఆదోని టౌన్, డిసెంబరు18 (ఆంధ్రజ్యోతి): ఆవోపా సంఘం ఆధ్వర్యంలో బుధవారం చిన్నారులకు రోగ నిరోధక శక్తిని పెంచే స్వర్ణామృత ప్రాసనం మందును అందజేశారు. సంఘం అధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్ గుప్తా మాట్లాడుతూ వికాస తరంగణి సహకారంలో దాత నగేష్ సౌజన్యంతో చిన్నారులకు అరోసారి పంపిణీ చేశామన్నారు. సంఘం కార్యదర్శి రఘు, ఈరన్న శెట్టి, వెంకటేశ్వరులు, రాజేష్, రత్నయ్య మహిళా విభాగం సభ్యులు వంకదారు మమతా శ్రీ, సంగీత, హిమబిందు, శ్రీదేవి పాల్గొన్నారు.

నిధులున్నా పనులు ప్రారంభించలేదు


ఎమ్మెల్యేతో కౌన్సిలర్ పార్వతి

ఆదోని, డిసెంబరు18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఒకోటు వార్డుకు రూ.26లక్షల నిధులు విడుదలైనా ఇంకా పనులు ప్రారంబించలేదని టీడీపీ కౌన్సిలర్ పార్వతి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే పార్థసారథికి కౌన్సిల్ హాల్లో వినతిపత్రం సమర్పించారు. తాను టీడీపీ తరపున గెలవడంతో వైసీపీ హయాంలో తన కాలనీకి నిధులు ఇవ్వలేదన్నారు రహదారులు, డ్రైనేజీలు, మహిళలకు మరుగుదొడ్లతో పాటు ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే పార్థసారథి సానుకూలంగా స్పందించి అభివృద్ధి చేద్దామని హామీ ఇచ్చారు.

అందుబాటులో ఉండాలి

మద్దికెర, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండాలని తహసీల్దార్ హుశేన్ సాహెబ్ ఆదేశించారు. బుధవారం కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. తమకు కేటాయించిన గ్రామాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అక్కడే ఉండి ప్రజలు, రైతులకు సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సమస్యల ఫిర్యాదులు వస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వీఆర్వోలు రంగస్వామి, రశీదు, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

ప్రజా పోరాటాలకు సిద్ధం కండి

వెల్దుర్తి/టౌన్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అంజిబాబు, నగేశ్ అన్నారు. బుధవారం వెల్దుర్తి సీఐటీయూ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ట్రూ అప్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలన్నారు. చెరువులను నీటితో నింపాలని, వెల్దుర్తి ప్రజలు రోజూ తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడండి


విద్యుత్ ఆదా కరపత్రాలతో విద్యార్థులు, అధికారులు

దేవనకొండ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌ను పొదుపుగా వాడాలని ఏఈ రవీంద్రకుమార్ కోరారు. బుధవారం స్థానిక జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంధన వనరులను సంరక్షించుకోవాలని అన్నారు. విద్యుత్ వినియోగ వివరాలను తల్లిదండ్రులకు తెలియజేయాలని విద్యార్థులను కోరారు. ఇంధన వనరుల పొదుపుతో పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మద్దిలేటి, ఉపాధ్యాయులు, విద్యుత్ సిబ్బంది, పాల్గొన్నారు.

సర్పంచుల కమిటీ


మల్లికార్జున, విజయుడు

మద్దికెర, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా పెరవలి గ్రామానికి చెందిన కారుమంచి మల్లికార్జున అలాగే ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన బురుజుల విజయుడును ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. బుధవారం మద్దికెరలో బొమ్మనపల్లి సర్పంచ్ ఆంజనేయులు అధ్యక్షతన ఎన్నిక నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయితీలకు సక్రమంగా నిధులు అందించాలని కోరారు. సర్పంచులు సుహాసిని, కల్పన, పద్మావతి, తదితరులు ఉన్నారు.

సపోస్ క్రిస్మస్ వేడుకలు..


దైవ సందేశం ఇస్తున్న పాస్టర్లు

దేవనకొండ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక క్రాస్‌రోడ్డు వద్ద వున్న చర్చిలో బుధవారం సపోస్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. బిషప్ రెవ.డా.కిరణ్ దైవ సందేశాన్ని అందించారు. అనంతరం కేక్ కట్‌చేసి పంచిపెట్టారు, వృద్దులకు దుస్తులను పంపిణీ చేశారు. పాస్టర్లు నిత్యానందం, బాలరాజు, విశ్వాసులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సు

వెల్దుర్తి, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామళ్లకోట గ్రామంలో బుధవారం రైతుసేవా కేంద్రంలో తహసీల్దార్ చంద్రశేఖరవర్మ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. పలువురు రైతులు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ హేమంత్‌రెడ్డి, వీఆర్వో వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

భూసమస్యల పరిష్కారానికే సదస్సులు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

- మద్దికెర తహసీల్దార్ హుశేన్ సాహెబ్



మద్దికెర, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహసీల్దార్ హుశేన్ సాహెబ్ తెలిపారు. ఆంధ్రజ్యోతికి ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న: రెవెన్యూ సదస్సులతో ప్రయోజనం ఉందా?
జవాబు: అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరిస్తున్నాం.
ప్రశ్న: ఎలాంటి అర్జీలు వస్తున్నాయి?
జవాబు: భూముల సర్వే, ఇతర అంశాలపై అర్జీలు వస్తున్నాయి.
ప్రశ్న: మండలంలో భూ ఆక్రమణలు ఉన్నట్లు ఆరోపణలు న్నాయి?
జవాబు: ఎవరైనా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం.
ప్రశ్న: స్పందన అర్జీలు పరిష్కరిస్తున్నారా?
జవాబు: నూతన ప్రభుత్వం వచ్చాక అనేక అర్జీలు వచ్చాయి. వాటిని పరిష్కరించి మా పరిధిలో లేనివి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళుతున్నాం.
ప్రశ్న: రీసర్వే సమస్యలపై ఎం చేస్తున్నారు?
జవాబు: గత ప్రభుత్వ హయంలో మండలంలోని బురుజుల, హంపా, బసినేపల్లి గ్రామాల్లో రీసర్వే చేశాం. ఇక్కడి అవకతవకలపై మళ్లీ రీసర్వే చేస్తున్నాం.
ప్రశ్న: రేషన్ సక్రమంగా అందుతుందా?
జవాబు: చౌక దుకాణాల ద్వారా పేదలకు నిత్యవసర వస్తువులు, రేషన్ ఎండీయూ వాహనాల ద్వారా అందిస్తున్నాము. అందని లబ్ధిదారులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాము.

అధ్వాన రహదారులు

● ప్రమాదాలకు నిలయంగా ఎమ్మిగనూరు, కోడుమూరు రోడ్లు
● వారంలో రెండు, మూడు ప్రమాదాలు
● భయాందోళనలో ప్రయాణికులు

గోనెగండ్ల, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): అధ్వానంగా మారిన రహదారులు నరకానికి నకళ్లుగా మారాయి. రోజూ ప్రమాదాలు జరుగుతుండటంతో పలువురు గాయపడుతున్నారు. గుంతలమయమైన రోడ్డు మీదకు రావాలంటేనే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. గత కొనేళ్లుగా ఎమ్మిగనూరు, కోడుమూరు రహదారి గుంతల మయంగా మారిపోయింది. దీంతో ప్రతి రోజు ఈ రహదారి వెంట రోడ్డు ప్రమాదాలు జరగుతునే ఉంటాయి. శనివారం రాత్రి గాజులదిన్నె గ్రామ సమీపంలో రెండు జీపులు ఢీకొనడంతో నలుగురికి గాయాలయ్యాయి. రాత్రిపూట వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. చీకటి పడితే ఈ రోడ్డు పై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు భయం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి గుంతల మయంగా మారడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. గత గురువారం రాత్రి బళ్లారికి చెందిన ఓ కుటుంబ సభ్యులు కారులో కర్నూలుకు వెళ్తుండగా వేముగోడు గ్రామ సమీపంలో రహదారి గుంతలో కారు పడటంతో అదుపుతప్పి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. వాహనంలో ఉన్న వారికి తీవ్రగాయాలయ్యాయి. ఇలా తరుచు ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. ఇక పల్లెలకు వెళ్లే దారులు కూడా ప్రమాదకరంగా మారాయి. పిల్లిగుండ్ల, ఒంటెడుదిన్నె, పుట్టపాశం, హెచ్ కైరవాడి, పెద్దనేలటూరు, అలువాల, కులుమాల, గోనెగండ్ల నుంచి ఐరన్‌బండ వెళ్లె రహదారి గంజహళ్లి, బైలుప్పల, అగ్రహారం గ్రామాలకు వెళ్లే రహదారులు ప్రమాదకరంగా మారాయి. సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనచోదలకు, ప్రజలు కోరుతున్నారు.


గాజులదిన్నె గ్రామ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న రోడ్డు


గోనెగండ్ల, కోడుమూరు ప్రధాన రహదారిలో గుంత

శిథిలావస్థలో తహసీల్దార్ కార్యాలయం

భయాందోళనల మధ్య విధులు నిర్వహిస్తున్న అధికారులు

కోసిగి, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): కోసిగిలోని తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. కోసిగి తహసీల్దార్ కార్యాలయాన్ని 1991లో అప్పటి కర్నూలు ఎంపీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ప్రస్తుతం కార్యాలయం గోడలు పగుళ్లు ఇచ్చి నెర్రలిచ్చాయి. మండల సర్వేయర్ గదిలో గోడలు పగుళ్లు వచ్చి సిమెంటు ఊడి పడటంతో రాళ్ల కనిపిస్తున్నాయి. అలాగే పైపెచ్చులూడి కింద పడుతున్నాయి. తహసీల్దార్ కార్యాలయం గదితో పాటు సమీప గదులో స్లాబ్ పెచ్చులూడి పడ్డాయి. కార్యాలయంలో విధులు నిర్వహించాలంటే భయం భయంగా ఉద్యోగులు కాలం వెళ్లదీస్తున్నారు. కొత్త భవనాలు నిర్మించాలని పలువురు రెవెన్యూ అధికారులు, ప్రజలు కోరుతున్నారు.


సర్వేయర్ గదిలో పగుళ్లు ఇచ్చిన గోడ

కనీస వేతనం ఇవ్వాలి


ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ 26వేలు, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు నారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు బుధవారం పదమూడవ రోజు సమ్మె కొనసాగించారు. ముందుగా స్థానిక మున్సిపల్ కార్యాలయం, వైఎస్ఆర్ సర్కిల్, అన్నమయ్య సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణతో కలిసి నారాయణ మాట్లాడారు. 15సంవత్సరాల సర్వీస్ కలిగినవారిని పర్మినెంట్ చేయాలని, మరణించిన కార్మికుడికి రూ. 10లక్షలు ఎక్స్‌గ్రేషియా, బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరి సమ్మెతో పట్టణంలో పలు చోట్ల వీధి దీపాలు వెలగలేదు. కొన్ని కాలనీల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలిగింది. కార్యక్రమంలో విజయ్‌కుమార్, శ్రీరాములు, బాలాజి, సాయి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పని వేళలు పాటించని అధికారులు


పెద్దకడబూరు తహసీల్దార్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

పెద్దకడబూరు , డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించడం లేదు. వివిధ పనులు కోసం వచ్చిన ప్రజలు చెట్లు కింద, కార్యాలయం ముందర, హోటల్ దగ్గర కూర్చొని పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది. రోజు 11 గంటలకు అధికారులు వస్తూ తమ పనులు చేసుకోని తర్వాత ప్రజలు పనులు చూస్తున్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో 10:30గంటలకు ముగ్గురు వీఆర్‌వోలు, 11గంటలకు డీటీ మాత్రమే వచ్చారు. తహసీల్దార్ శ్రీనాథ్, ఇద్దరు వీఆర్‌వోలు, ఇన్‌చార్జి ఆర్ఐ మాత్రం గవిగట్టులోని గ్రామ సదస్సులో పాల్గొన్నారు. వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు సంబంధిత అధికారులు లేకపోవడంతో ఆవేదనతో వెనుదిగారు.

భూ సమస్యలను పరిష్కరిస్తాం


మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ గురురాజరావు

మంత్రాలయం, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రీసర్వేలో భూ సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తామని డిప్యూటీ తహసీల్దార్ జీకే గురురాజరావు అన్నారు. బుధవారం మండలంలోని సుంకేశ్వరి గ్రామంలో వీఆర్వో ఆనంద్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీ మాట్లాడుతూ భూసరిహద్దులు మ్యుటేషన్, కొలతల వివాదాలు, సరిహద్దులు, పేర్లు మార్పులు, ఆన్‌లైన్‌లో తప్పులు వంటి అంశాలపై దరఖాస్తులు చేసుకున్న ప్రతి రైతుకు పరిష్కారం చూపుతామన్నారు. భూ సమస్యలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ఏ రైతు కూడా నష్టపోకుండా న్యాయం జరిగే విధంగా ఉన్నతాధికారులు కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం 18 దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో వీఆర్వోలు నరసప్ప, సర్వేయర్ తిమ్మేష్, షహనాజ్, లలిత, రామాంజనేయులు రోగెప్ప పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు రూరల్: రైతుల సమస్యలను పరిష్కరించడం కోసమే రెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ శేషఫణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దైవందిన్నె గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసమే సదస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్వేయర్ వాహిద్, వీఆర్వో ఈరన్న, వేంకటేశ్వరులు, తిరుపాల్, నాగేంద్రమ్మ, గోపాల్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో టీడీపీ నాయకుడి మృతి

గోనెగండ్ల, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వీరంపల్లి గ్రామని చెందిన టీడీపీ గ్రామాధ్యక్షుడు శ్రీనివాసనాయుడు బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉండటంతో కర్నూలు అనుపత్రిలో చికిత్స చేయించారు. చికిత్స నుంచి కోలుకోలేక బుధవారం మృతి చెందాడు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న గోనెగండ్ల మండల టీడీపీ నాయకులు శ్రీనివాసుల నాయుడి ఇంటికి వెళ్లి నివాళి అర్పించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి విచారం వ్యక్తం చేశారు. దహనసంస్కారాలకు మండల టీడీపీ నాయకులు రూ. 22వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నజీర్‌సాహెబ్, తిరుపతయ్యనాయుడు, ఎర్రబాడు శ్రీనివాసులనాయుడు, కున్నూరు రమణ, తిమ్మారెడ్డి, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రమేష్‌నాయుడు, నూరసాహెబ్, రంగస్వామి నాయుడు, గౌండరహంతుల్లా, కొత్తింటి ఫకృద్దీన్ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

గోనెగండ్ల, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని ఎంపీడీవో మణిమంజరి కోరారు. బుధవారం ఎంపీడీవో సమావేశ భవనంలో గ్రామస్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ప్రాంతీయకరణ అనే అంశంపై సర్పంచ్‌లు, వీఆర్వోలు, సర్వేయర్లు, ఇంజనీర్ అసిస్టెంట్‌లు, డిజిటల్ అసిస్టెంట్‌లకు రెండు రోజులు ఇచ్చిన శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఏపీని ఇండియాలో అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత పాటించాలని అన్ని గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులకు, అధికారులు సూచించారు. శిక్షణాధికారి జేమ్స్ కృపావరం శిక్షణ ఇచ్చారు. సమావేశంలో పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఈవోఆర్డీ అనంతశయన, పీఆర్ఏఈ శివశంకర్, అధికారులు పాల్గొన్నారు.

వర్మీకంపోస్టుతో ఆదాయం తీసుకురావాలి

గోనెగండ్ల, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): వర్మీకంపోస్టు ద్వారా ప్రతి గ్రామ పంచాయతి సిబ్బంది తమ పంచాయతీకి ఆదాయం తీసుకురావాలని డీపీఆర్‌సీ రిసోర్స్‌పర్సన్ జేమ్స్ కృపావరం కోరారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చెత్తనుంచి సంపద కేంద్రంలో తయారు చేసిన వర్మికంపోస్టుతో స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఒక కేజీ వర్మీకంపోస్టు ధర రూ. 10గా నిర్ణయించారు. ఇళ్ల దగ్గర పూల మొక్కల కోసం 30 కేజిల వర్మిని కొంత మంది ఉద్యోగులు, ప్రజలు కొనుగోలు చేశారు. గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ గ్రామంలోని ఇళ్ల నుంచి సేకరించిన తడి, పొడి చెత్తలకు వానపాములను జతచేసి వర్మి కంపోస్టు ఎరువును తయారు చేశామన్నారు. ఈ వర్మీ కంపోస్టును మిరప, ఉల్లి, పంటలతో పాటు ఇతర పంటలకు కూడా వేయవచ్చని, పంట దిగుబడి అధికంగా వస్తుందన్నారు. 50 కేజీల బస్తా రూ. 750గా నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మలాంగ్, సుభాన్, అనిల్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రాఘవరాయడికి స్వర్ణ కవచ సమర్పణ సేవ

మంత్రాలయం, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి బంగారు కవచం సమర్పణ సేవ వైభవంగా నిర్వహించారు. బుధవారం ధనుర్మాస విదియ శుభదినాన్ని పురస్కరించుకొని పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆధ్వర్యంలో పండితులు బృందావనానికి సుప్రభాతం, నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం, తులసి అర్చన, విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. పీఠాధిపతి హస్తోదకం చేసి మహా మంగళహారతులు ఇచ్చారు. బంగారు, వెండి, పట్టు వస్త్రాలు, బెంగుళూరు నుంచి తెచ్చిన ప్రత్యేక పుష్పాలు, బంగారు కవచంతో చూడముచ్చటగా అలంకరించారు.

బర్త్ సర్టిఫికెట్‌కు వసూళ్లు


జనన సర్టిఫికెట్ కోసం రూ.1,500 హెల్త్ అసిస్టెంట్ తీసుకున్నాడని తెలుపుతున్న బాధితుడు

కోసిగి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కోసిగి ప్రభుత్వానుపత్రిలో పని చేస్తున్న హెల్త్ అసిస్టెంట్ బర్త్ సర్టిఫికెట్ల మంజూరు కోసం డబ్బులు వసూలు చేస్తున్నాడు. మండల పరిధిలోని వందగల్లు గ్రామానికి చెందిన పింజారి ఆయేతాజ్ అనే బాలిక 29-05-2018లో కోసిగి ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించింది. అప్పటి బర్త్ సర్టిఫికెట్‌లో ఇంటి పేరు తప్పుగా పడటంతో సవరణ కోసం బంధువులు వందగల్లులో హెల్త్ అసిస్టెంట్‌ను సంప్రదించారు. ఈ పని చేయడానికి హెల్త్ అసిస్టెంట్ వారి నుంచి రూ.1,500 ఫోన్‌పే చేయించుకున్నాడు. ఇప్పటి వరకు వంద మంది నుంచి హెల్త్ అసిస్టెంట్ డబ్బులు వసూళ్ల చేసినట్లు తెలుస్తోంది. ఆయనపై జిల్లా స్థాయి వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని కోసిగి ప్రజలు కోరుతున్నారు.

విచారించి చర్యలు తీసుకుంటాం

కోసిగి ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న హెల్త్ అసిస్టెంట్ బర్త్ సర్టిఫికెట్లకు డబ్బులు వసూలు చేశారని మా దృష్టికి వచ్చింది. బాధితులు ముందుకు వచ్చి రాతపూర్వకంగా అర్జీలు ఇస్తే ఆయనపైన చర్యలు తీసుకుంటాం. ఇదే విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ఎవరూ కూడా బర్త్ సర్టికెట్ల కోసం డబ్బులు ఇవ్వరాదు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయిన వారికి ఉచితంగా బర్త్ సర్టిఫికెట్లు అందజేస్తాం.

- డాక్టర్ మనోజ్ కుమార్, మెడికల్ ఆఫీసర్

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


మృతి చెందిన బోయ వీరేష్

కోసిగి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): బైక్ అదుపు తప్పి కిందపడటంతో యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన కోసిగి మండల పరిధిలోని పల్లెపాడు గ్రామ మలుపు వద్ద బుధవారం చోటు చేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్మిగనూరు తాలుకా నందవరం మండలం బాపురం గ్రామానికి చెందిన బోయ వీరేష్(26) తన మిత్రుడుతో కలిసి కౌతాళం మండలం బండమీద చిరుతపల్లి గ్రామంలో దేవర కార్యక్రమానికి వెళ్లారు. బుధవారం రాత్రి గ్రామానికి తిరిగి వస్తుండగా.. పల్లెపాడు మలుపు వద్ద బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. బైకు వెనుకాల కూర్చున బోయ వీరేష్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది వీరేష్ అప్పటికే మృతి చెందాడని స్థానికులకు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుడికి భార్య సరస్వతి, ముగ్గురు కూతుళ్ల ఉన్నారు. కోసిగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గురిపై దాడి

● తల్లికి గాయాలు, కేసు నమోదు


మంత్రాలయం, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండలంలోని బూదూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దావీదు అనే వ్యక్తి తన తల్లి, అత్త, భార్యపై దాడి చేశాడు. తల్లికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మంత్రాలయం ఎస్ఐ పరమేష్ నాయక్ తెలిపిన వివరాల మేరకు మంగళవారం రాత్రి దావీదు మద్యం తాగి ఇంటికి వచ్చి భార్య వెన్నెలమ్మతో గొడవ పడ్డాడు. భార్యను కట్టెతో కొట్టేందుకు యత్నించగా తల్లి జెరీసమ్మ అత్త ఏసమ్మ అడ్డుపడ్డారు. దాంతో వీరిపై కట్టెతో దాడి చేశాడు. దాడిలో తల్లికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు. తల్లి జెరీసమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం


డీసీ మెంబరును సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

కౌతాళం, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప, సీనియర్ నాయకుడు బాపురం శివమోహన్ రెడ్డిని బుధవారం కౌతాళం-2 డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు టిప్పుసుల్తాన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. అనంతరం డీసీ టిప్పుసుల్తాన్‌ను టీడీపీ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో కౌతాళం సాగునీటి సంఘం అధ్యక్షుడు డింగి రఘురాం, నాయకులు బాపురం వెంకటరెడ్డి, రాజబాబు, సిద్ధూ, రహిమాన్ ఉన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు


హోటల్‌లో తనిఖీ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): దుకాణాలు, హోటళ్లల్లో ప్లాస్టిక్ కవర్లు వాడరాదని శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు సూచించారు. బుధవారం పట్టణంలో పలు చోట్ల మున్సిపల్ కార్యాలయ సిబ్బంది విస్తృత తనిఖీలు చేపట్టారు. అన్నమయ్య సర్కిల్‌లో ఓ హోటల్‌లో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నట్లు గుర్తించి జరిమానా విధించారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడరాదని సూచించారు. ఆయన వెంట గోవిందు, లక్ష్మన్న, శేఖర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా దేవర

అమ్మవార్లను దర్శించుకున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి

కౌతాళం, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిరుతాపల్లి, పొదలకుంట, రౌడూరు గ్రామాల్లో గ్రామ దేవత మారికాంబదేవి, గోతులదొడ్డి గ్రామంలో దుర్గాదేవి దేవర ఉత్సవాలు గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మంగళవారం అర్ధరాత్రి నుంచి దేవర ఉత్సవాలను ప్రారంభించారు. బుధవారం తెల్లవారుజామున అమ్మవార్లకు మహిళలు కుంబాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నాయకులతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్నారు. వీరి వెంట టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప, సీనియర్ నాయకులు శివ మోహన్ రెడ్డి, నాయకులు శివమోహన్‌రెడ్డి, కోట్రేష్‌గౌడ్, కురుగోడు, రాజబాబు, సిద్దు ఉన్నారు.

మంత్రాలయం: మండలంలోని నారాయణపురం గ్రామంలో మారెమ్మ దేవర ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. బుధవారం టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి, ధరణీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మారెమ్మ దేవతలకు నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నైవేద్యాలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి పట్టుచీర, బంగారు, వెండి, ప్రత్యేక పుష్పాలతో చూడముచ్చటగా అలంకరించారు. అమ్మవారి ఆలయాన్ని విద్యుద్దీపాలతో ముస్తాబు చేశారు. దేవర ఉత్సవాలను పురస్కరించుకుని పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మహోత్సవాలకు కర్ణాటక, మంత్రాలయం నియోజకవర్గం నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో నాయకులు బాబురెడ్డి, కృష్ణారెడ్డి, సీనన్న, గురురాజు, తదితరులు పాల్గొన్నారు.


రౌడూరులో పూజలందుకుంటున్న మారికాంబ దేవి

ఎస్సీ సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటు చేయాలి

ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరులో బాలుర, బాలికల ఎస్సీ సంక్షేమ హాస్టళ్ల ఏర్పాటు చేయాలని ఆర్‌పీఎస్ఎఫ్, ఆర్‌యూఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆర్‌పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది, ఆర్‌యూఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ మాట్లాడుతూ పట్టణంలో ఎస్సీ బాలురు, బాలికల హాస్టల్స్ లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఎస్సీ హాస్టల్స్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

హెల్మెట్ తప్పనిసరి


ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధిస్తున్న ఎస్ఐ

పెద్దకడుబూరు, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని ఎస్ఐ నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని హనుమాపురం గ్రామ సమీపంలో ఉన్న ఆదోని- ఎమ్మిగనూరు రహదారిలోని వానాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెల్మెట్, వివిధ పత్రాలు లేని 20మంది ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రాలు స్వైర విహారం

● ఇబ్బందుల్లో గ్రామస్థులు


ప్రధాన రహదారిలో బస్సుకు అడ్డంగా నిలిచిన గుర్రాలు

గోనెగండ్ల, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో గోనెగండ్ల, గాజులదిన్నె, హెచ్ కైరవాడి, వేముగోడు, కులుమాల, అలువాల గ్రామాల్లో నెల రోజులుగా గుర్రాలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఆయా గ్రామాల్లో అతి వేగంగా పరిగెత్తుతూ భయాందోళనకు గురి చేస్తున్నాయి. రహదారులకు అడ్డంగా నిలిచి ఉండటంతో రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుర్రాలు రాత్రిపూట గ్రామశివార్లలో వేరుశనగ పొలాలపై పడి పంటను నాశనం చేస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. ఆయా గ్రామ పంచాయతీ సిబ్బంది గుర్రాలు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యల వలయంలో ఆర్టీసీ బస్టాండు

ప్రయాణికులకు మౌలిక వసతులు కరువు

కోసిగి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నెలకు రూ.లక్షల్లో ఆదాయం వస్తున్నప్పటికీ కోసిగి ఆర్టీసీ బస్టాండు సంబంధిత అధికారులు అభివృద్ధిని మరిచారు. ఆర్టీసీ బస్టాండు వెనుకాల చెత్త డంపింగ్ యార్డు మాదిరిగా చెత్తకుప్పలు దర్శనం ఇస్తుండటంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఎమ్మిగనూరు, ఆదోని డిపోల నుంచి నిత్యం పదుల సంఖ్యలో బస్సులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ బస్టాండులో మౌలిక వసతులు కల్పించడంలో ఆర్టీసీ అధికారులు విఫలమయ్యారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బస్టాండులో కనీసం కుర్చీలు, ఫ్యాన్లు, తాగునీరు వంటి మౌలిక వసతులు కూడా లేవని, బస్సు ఏ సమయాల్లో వస్తుందో కంట్రోల రూమ్ కూడా ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండు వెనుకాల దుర్గంధం వెదల్లుతుండటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. బస్టాండు మొత్తం చెత్తాచెదారంతో నిండి దుర్వాసన వస్తుందని మండిపడుతున్నారు. ఆర్టీసీ అధికారులు లాభపేక్ష కాకుండా ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు.


ఆర్టీసీ బస్టాండు వెనుక నిండివున్న చెత్తాచెదారం


కోసిగి ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఉన్న పశువులు